**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.30-06-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1776- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, కేదారేశ్వర పేట నందు గల మ్యాంగో మార్కెట్ కళ్యాణమండమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి ది.01-02-2007 నుండి 31-01-2010 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.298, తేది.04-01-2007 ప్రకారము సంవత్సరమునకు లీజు సొమ్ము రూ.3,00,699/-లు చెల్లించు పద్ధతిపై రోజుకు రూ.4,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు యివ్వబడినది.

మరియు మరియొక 3సం.ల కాలము అనగా ది.01-02-2010 నుండి 31-01-2013 వరకు 33.33% చొప్పున పెంపుదల చేసి రూ.4,01,000/-లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.355, తేది.12-11-2009 నందు ఆమోదించబడినది. కావున లీజుదారుడు మొత్తము లీజు చెల్లించియున్నారు.

లీజుకాలము ది.31-01-2013తో పూర్తి అయినందున మరియొక 3 సం.లు 33.33% పెంపుదల చేయుచూ సంవత్సరమునకు రూ. రూ.5,34,653/- లు చెల్లించవలసియున్నది.

మరియు ఆఫీసు వారి యు.ఓ.నోట్ నెం.Rc.EII-142701/2012, ది.11-11-2010 ప్రకారము ది.01-10-2011 నుండి 30-09-2012 మధ్య కాలములో సదరు కళ్యాణమండపమునందు మొదటి అంతస్థును నిర్మాణము చేపట్టినారు. సదరు నిర్మాణము ఇంకనూ పూర్తిఅయిఉండలేదు. కావున లీజుదారునికి, పై తెల్పిన కాలమునకు చెల్లించవలసిన అద్దెను మినహాయించడమైనది.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.పూర్ణచంద్రరావు గారికి కేదారేశ్వర పేట నందు గల మ్యాంగో మార్కెట్ కళ్యాణమండమును నిర్వహించుకొనుటకు, లీజు కాలము ది.01-02-2007 నుండి లీజుకు యివ్వబడినది. సదరు లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజు కాలము మరియొక 3 సంవత్సరములకు అనగా ది.01-02-2013 నుండి ది.31-01-2016 వరకు పెంచుచూ, ప్రస్తుతము ఉన్న లీజు మొత్తముపై 33 1/3% పెంచుటకు లీజుదారుడు అంగీకరించి నందున సంవత్సరమునకు రూ.5,34,653/-లు చొప్పున మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణమండమును లీజుకు ఇచ్చు విషయములో మరియు సదరు కళ్యాణమండపము యొక్క మొదటి అంతస్థు నిర్మాణమును ది.01-10-2011 నుండి 30-09-2012 వరకు, ఒక సంవత్సర కాలము పాటు అద్దె మినహాయింపు విషయముపై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-443/2002)

2/1777- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, గాంధినగర్‌లో గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి ది.14-7-2008 నుండి 13-7-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.116 , తేది.26-6-2008 ప్రకారము సంవత్సరమునకు లీజు సొమ్ము రూ.7,03,000/-లు చెల్లించు పద్ధతిపై రోజుకు రూ.5,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు యివ్వబడినది.

ది.25-6-2011 తేది గల తన అర్జీలో శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది. !3-7-2011 తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

మరియు మరియొక 3సం.ల కాలము అనగా ది.14-07-2011 నుండి 13-07-2014 వరకు 33.33% చొప్పున పెంపుదల చేసి రూ.9, 46,500/-లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం1555, తేది.23-01-2014 నందు ఆమోదించబడినది. కావున లీజుదారుడు మొత్తము లీజు చెల్లించియున్నారు.

సదరు లీజుదారుడు లీజు పెంపుదల పై హైకోర్టుకు వెళ్ళగా కోర్టు వారు W.P.No.26286/2011, dt.20-09-2011 ద్వారా ఇన్‌టిరియమ్ ఆర్డర్ తేది.20-09-2011 నందు తదుపరి ఆదేశములు ఇచ్చు వరకు సదరు కళ్యాణ మండపము లీజుకు సదరు లీజుదారుని ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల చేసి చెల్లించవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు.

కావున కోర్టువారు ఇందుపై జారీ చేయు తదుపరి ఆదేశములు వచ్చు వరకు లేనిచో పైన జారీ చేసిన ఇంటిరియమ్ ఆర్డరు రద్దుపరుచు వరకు లీజుకాలము ది.13-07-2014తో పూర్తి అవనున్న కారణముగా సదరు లీజుదారునికి 1 సంవత్సర కాలము లీజును 11.11% పెంపుదల చేయుచూ, సంవత్సరమునకు లీజు మొత్తముగా రూ.10,51,656/-లు చెల్లించవలసియున్నది.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.పూర్ణచంద్రరావు గారికి కందుకూరి కళ్యాణమండపము, గాంధీనగర్ నిర్వహించుకొనుటకు లీజు కాలము ది.14-7-2008 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజుదారునికి లీజు కాలమును ఒక(1) సంవత్సరము పాటు అనగా ది.14-7-2014 నుండి 13-7-2015 వరకు పెంచుచూ,ప్రస్తుతము ఉన్న లీజు మొత్తముపై 11.11% పెంచుటకు లీజుదారుడు అంగీకరించి నందున సంవత్సరమునకు రూ.10,51,656/-లు చొప్పున మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణమండమును లీజుకు ఇచ్చు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచుతూ ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్4-22184/2002)

3/1778- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్‌సింగ్‌నగరులో గల షాధీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.408, తేది.16-2-2008 ప్రకారము లీజుకు ఇవ్వబడినది.

ది.4-3-2011 తేది గల తన అర్జీలో శ్రీ కె.సాంబశివరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది.21-4-2011తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

అజిత్‌సింగ్ నగరులో గల షాధీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి 27-9-2004 నుండి 26-9-2007 వరకు లీజు మొత్తము సంవత్సరమునకు రూ.83,000/-లు చొప్పున లీజుకివ్వబడినది. సదరు షాధీఖానాను సివిల్ సప్లయి ఆఫీసు వారు డి.పి.యల్.సెంటర్లను నిర్వహించుటకు రేషను కార్డుల పంపిణీ నిమిత్తము ఉపయోగించుకొనియున్నందున కాంపెన్‌సేషన్‌గా 208 రోజులు అధికారుల ఉత్తర్వుల ప్రకారము లీజుకాలమును 27-9-2007 నుండి 21-4-2008 వరకు పొడిగించడమైనది. తదుపరి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు 33 1/3% అద్దె పెంపుదల పై సంవత్సరమునకు లీజు మొత్తమునకు రూ.1,10,700/-ల చొప్పున లీజుకు ఇవ్వబడినది. మరియు లీజుకాలమును మరియొక 3 సంవత్సరములకు అనగా ది.22-04-2011 నుండి ది.21-04-2014 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1535, dt.20-12-2013 ప్రకారముగా రూ.1,47,600 సంవత్సరమునకు 33 1/3% అద్దె పెంపుదల పై లీజు పొడిగించడమైనది. లీజు మొత్తము బకాయి లేకుండా చెల్లించియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్ నెం.535 తేది.8-7-1998 మరియు జి.ఒ.నెం.791 ది.1-7-2002 ప్రకారము లీజు కాలమును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల పై లీజు పొడిగించవచ్చును.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ కొత్త సాంబశివరావు గారికి షాదిఖానా ఫంక్షన్ హాలును (అజిత్ సింగ్ నగర్) నిర్వహించుకొనుటకు లీజు కాలము ది.29-4-2004 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజు కాలము మరియొక 3 సంవత్సరములకు అనగా ది.22-4-2014 నుండి 21-4-2017 వరకు పెంచుతూ, ప్రస్తుతము ఉన్న లీజు సొమ్ముపై 33 1/3% పెంచుచూ, అనగా

రూ.1,96,795/-లు సంవత్సరమునకు అద్దెతో పాటుగా అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణ మండపము లీజుకు ఇచ్చు విషయములో స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-1645 / 2003)

4/1779- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యన్.టి.ఆర్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 43 | 216 | I.LAXMI SAMRAJYAMMA | 01-05-2005 | 30-04-2014 | 01-05-2014 to 30-04-2017 | 4725 | 6300 |
| 2 | 53 | 288 | MUKESH KUMAR | 30-06-2005 | 29-06-2014 | 30-06-2014 to 29-06-2017 | 6300 | 8400 |
| 3 | 66 | 204 | B.SRINIVAS | 07-05-2003 | 06-05-2014 | 07-05-2014 to 06-05-2017 | 2268 | 3024 |
| 4 | 98 | 132 | UPPU SRINU | 18-07-2005 | 17-07-2014 | 18-07-2014 to 17-07-2017 | 2049 | 2732 |
| 5 | 99 | 132 | K VENKATA DURGA RAO | 19-05-2005 | 18-05-2014 | 19-05-2014 to 18-05-2017 | 1513 | 2017 |

(Rc.N3-106939-2014).

5/1780- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎ.యం.సి కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 15 | 288 | K.SUBRAHMANY ESWARA RAO | 31-10-2003 | 30-10-2012 | 31-10-2012 to 30-10-2015 | 17066 | 22754 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 36 | 288 | S.RUKHMINAMMA | 06-11-1998 | 05-11-2003 | 06-11-2003 to 05-11-2006 | 14181 | 18908 |
| 3 | 40 | 288 | SYED MD.ALI | 18-07-2010 | 17-07-2013 | 18-07-2013 to 17-07-2016 | 5500 | 7333 |

(Rc.N3-106985/2014).

6/1781- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దమ్మాలపాటి రామరావు వెజిటబుల్ మార్కెట్ నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 85.85 | N SRINIVASA RAO | 24-06-2005 | 23-06-2014 | 24-06-2014 To 23-06-2017 | 1184 | 1579 |
| 2 | 4 | 85.85 | R.BRAHMANAND ACHARYULU | 20-06-2011 | 19-06-2014 | 20-06-2014 To 19-06-2017 | 890 | 1187 |
| 3 | 7 | 85.85 | B VIJAYA KUMARI | 01-07-2008 | 30-06-2014 | 01-07-2014 To 30-06-2017 | 867 | 1156 |
| 4 | 11 | 85.85 | SK.BASHA | 01-07-2008 | 30-06-2014 | 01-07-2014 To 30-06-2017 | 867 | 1156 |
| 5 | 19 | 85.85 | M JAYA SEKHAR | 18-05-2011 | 17-05-2014 | 18-05-2014 To 17-05-2017 | 1185 | 1579 |

(Rc.N3-106931/14).

7/1782- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజు కాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు/షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి

సూచన చదవటమైనది.

| Sl No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 99 | N.DURGA SRINIVAS | 25-01-2008 | 24-01-2014 | 25-01-2014 | 712 | 969 |
| 2 | 5 | 99 | V KARTHIK | 25-03-2008 | 24-03-2014 | 25-03-2014 | 1219 | 1625 |
| 3 | 13 | 99 | G VENKATESWARA RAO | 15-05-2006 | 14-05-2012 | 15-05-2012 | 533 | 711 |
| 4 | 20 | 99 | A SEETHARAMAIAH | 09-08-2005 | 08-08-2014 | 09-08-2014 | 1219 | 1626 |

(Rc.N3-106941/2014).

8/1783- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శ్రీ కృష్ణ దేవరాయ షాపింగ్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | FF18 | 131.25 | T.SUBRAHMANYESWARA RAO | 03-06-2011 | 02-06-2014 | 03-06-2014 TO 02-06-2017 | 1500 | 2000 |
| 2 | SF13 | 131.25 | I SRINIVASA RAO | 05-07-2011 | 04-07-2014 | 05-07-2014 TO 04-07-2017 | 1150 | 1533 |

(Rc.N3-106932/2014).

9/1784- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గుజ్జల సరళా దేవి కళ్యాణ మండపము నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి కానున్నందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి. నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి

సూచన చదవట్మెనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 34 | 110.25 | SK MAHABOOB | 01-07-2011 | 30-06-2014 | 01-07-2014 TO 30-06-2017 | 333 | 444 |

(Rc.N3-106929/2014).

10/1785- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **ది.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమీటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.** సదరు టెండరు నందు శ్రీ ఎ.యన్.యం శేఖర్ గారు హెచ్చుపాటదారుడైన ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

<u>అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము:-</u>

| వ.నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ లంక వసంత రావు | 4,64,440 | 4,66,440 | 4,69,440 | 1,16,110 |
| **2** | **శ్రీ ఎ.యన్.యం.శేఖర్** | **4,64,440** | **4,65,440** | **4,79,559** | **1,16,110** |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.15,119=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ ఎ.యన్.యం.శేఖర్** గారికి అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-125116/2014)

11/1786- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందనందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **ది.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమీటీ వారి ఆధ్వర్యములో బహిరంగవేలము నిర్వహించి టెండర్లు**

**తెరవడమైనది.** సదరు టెండరు నందు శ్రీ వి.ఈశ్వర రావు హెచ్చుపాటదారుడైన ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

**బ్రహ్మానందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశము:-**

| వ.నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **శ్రీ వి.ఈశ్వరరావు** | **1,91,108** | **2,00,000** | **2,43,000** | **47,777** |
| 2 | శ్రీ పి.రామారావు | 1,91,108 | 1,99,000 | 2,07,900 | 47,777 |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.51,982=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ వి.ఈశ్వరరావు** గారికి బ్రహ్మానందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-125117/2014)

12/1787- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సీతన్న పేట కమ్యూనిటీ హాలును** స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరకాలము లీజుకిచ్చుటకు గాను ది.30-05-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.24-05-2014న ఆంధ్రప్రభ దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.30-05-2014న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వరుస సంఖ్య | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అద్దె సం.నకు రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన అద్దె మొత్తము సం.నకు రూ. | బహిరంగవేలములో ఆఫరు చేసిన మొత్తము సం.నకు రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **జి.సుదర్శన రావు** | **6,97,700** | **7,39,000** | **7,32,000** | Highest Bidder. |
| 2 | కె.సరోజ రాణి | 6,97,000 | 6,98,400 | 7,35,000 | |

పై తెల్పిన పట్టికనందు 1730 చ.అ.ల విస్తీర్ణము గల **సీతన్న పేట కమ్యూనిటీ హాలునకు** ఇద్దరు టెండరుదారులు టెండరు కం బహిరంగ వేలములో పాల్గొనినారు. వారిలో **జి.సుదర్శన రావు** గారు హెచ్చు మొత్తములో అనగా రూ.**7,39,000/-**లు ఆఫరు చేసియున్నారు.

కనుక సదరు కమ్యూనిటీ హాలును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.5000/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, స్వాధీనము చేసిన నాటి నుండి ఒక సంవత్సర కాలమునకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.(Rc. N4-120416/2014).

13/1788- శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.12-08-13 నుండి 16-01-2014 వరకు "CAD Acute Inferior Wall Myocardial Infraction" ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియయపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,835/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.181/MR/G6-II/13, తేది.26-05-2014 నందు శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,635/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,635/-లను (ఆరు వేల ఆరు వందల ముప్పైఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-104758/2014)

14/1789- శ్రీమతి బి.కాంతమ్మ రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తేది: 22-01-2014న గల అర్జీ నందు తన కుమార్తె అయిన శ్రీమతి బి.విజయలక్ష్మికి ఆంధ్రా హాస్పిటల్స్ (భవానీపురం) ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ నందు ది.29-09-2013 నుండి ది.30-09-2013 వరకు "RTA Minor Head Injury, multiple Facial Abrasions" ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నారనియూ, అందు నిమిత్తము రూ.12,317/-లు ఖర్చు చేసిన మొత్తమును మెడికల్ రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతోపాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.144/MR/G6-II/13, తేది.21-05-2014 నందు శ్రీమతి బి.కాంతమ్మ, రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.12,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.12,000/-లను (పన్నెండు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.కాంతమ్మ, రికార్డు అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-103469/2014)

15/1790- శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరు ది.06-03-2014 న గల అర్జీనందు తను హృద్రోగమునకు ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.18-10-2013 నుండి ది.21-01-2014 వరకు ఔట్ పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.6,486/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.329/MR/G6-II/13, తేది.2-6-14 నందు శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.6,486/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిఫార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.6,486/-లను (ఆరు వేల నాలుగువందల ఎనభై ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-110924/2014).

16/1791- శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్ గారు తనకు పూర్ణా హార్ట్ ఇన్స్టిట్యూట్ నందు "C.A.D., Chroniocstable Angina TMT Positive, Good LV Function, Hypertensive, Diabetic, CAG, TVD, CABG" చికిత్స నిమిత్తము మెడికల్ రీయింబర్సుమెంటుకు అయిన ఖర్చు రూ. 9,500/- + 2,00,000/- మంజూరు చేయుట గురించి.

శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్ ది.22-03-2014న గల అర్జీనందు తను పూర్ణా హార్ట్ ఇన్స్టిట్యూట్, విజయవాడ నందు "C.A.D., Chroniocstable Angina TMT Positive, Good LV Function, Hypertensive, Diabetic, CAG, TVD, CABG" కు ది.04-01-2014న యాంజియోగ్రామ్ మరియు ది.19-1-14 నుండి ది.29-01-14 వరకు చికిత్స చేయించుకున్నానని తెలుపుతూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,34,619/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి లేఖలు యల్.డిస్.నెం.20281(1)/MA-E/2014, తేది.05-05-2014 మరియు యల్.డిస్.నెం. 20281(2)/ MA-E/2014, తేది.05-05-2014 నందు శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం. యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.9,500/- మరియు 2,00,000/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

అందుపై, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.9,500/- మరియు 2,00,000/-లు లను (తొమ్మిది వేల ఐదు వందలు మరియు రెండు లక్షల రూపాయిలు మాత్రమే) శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్‌కు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-114095/2014).

17/1792- శ్రీ డి.పి.యస్.ఆర్. ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరు ది.27-01-2014న గల అర్జీనందు తను పూర్ణా హార్ట్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ నందు "C.A.D., Chroniocstable Angina TMT, Diabetic CABG"కు ది.30-09-2013 నుండి ది.09-10-2013 వరకు చికిత్స చేయించుకున్నానని తెలుపుతూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,07,726/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి లేఖ యల్.డిస్.నెం.8733(1)/MA-E/2014, తేది.23-03-2014 నందు శ్రీ డి.పి.యస్.ఆర్. ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం. యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.2,00,000/- లు చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

అందుపై, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రుటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయిలు మాత్రమే) శ్రీ డి.పి.యస్.ఆర్.ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-104207/2014).

18/1793- శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారు తనకు గీతా ముళ్లపూడి ఇంటర్నేషనల్ హై టెక్నాలజీ డెంటల్ హాస్పటల్, రాజమండ్రి నందు "Advance Full mouth F/9 surgery Cbone FPD" చికిత్స చేయించుకున్నాననియూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.10,100/- లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులు జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజీ మరియు హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు, వారి యొక్క లేఖ నెం. Rc. No.33/ GDC /ACH/2014, Dt.07-04-2014 నందు శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారి మెడికల్ ఖర్చుల క్రింద జి.ఓ.యం.యస్.నెం.105, HM & FW (K1) డిపార్టుమెంటు, Dt.15-03-2005 ప్రకారము రూ.10,000/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజీ మరియు హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పది

వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C4-159795/2013).

19/1794- శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 గారు తన భార్య శ్రీమతి కె.రూపలత గారికి వాసన్ ఐ కేర్ హాస్పటల్ నందు కుడి కంటికి సంబంధించి కాటరాక్ట్ శస్త్ర చికిత్స చేయించినాననియూ సదరు వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.20,266/- లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులు జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు, వారి యొక్క లేఖ నెం. 5389/MR/G611/13, Dt.01-02-2014 నందు శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 గారి భార్య శ్రీమతి కె.రూపలత గారి మెడికల్ ఖర్చుల క్రింద జి.ఓ.యం.యస్.నెం.74, HM & FW (K1) డిపార్టుమెంటు, Dt.15-03-2005 ప్రకారము రూ.14,000/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.14,000/-లను (పధ్నాలుగు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C4-155575/2013).

20/1795- శ్రీసి.హెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.02-02-2014 నుండి ది.12-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము యాపిల్ డెంటల్ కేర్, విజయవాడ నందు "Consultation Charge, 12 units fixed metal ceramic bridge chage" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.21,700/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Actt/2014, dt.22-05-2014 నందు శ్రీసిహెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీసిహెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-114311/2014)

21/1796- శ్రీ సయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.20-02-2014 నుండి ది.23-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము యస్.వి ఆర్.న్యూరో & ట్రామా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "(VBI) Neuro Problem" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు

వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.23,449/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.395/MR/G6II/13, dt.04-06-2014 నందు శ్రీసయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.15,577/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.15,577/-లను (పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీసయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-113387/2014)

22/1797- శ్రీజి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.06-12-2013 నుండి ది.20-12-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము సెంట్ ఆన్స్ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "severe PAN, ASD, LVF, HTN, DM AFT" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.32,604/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.180/MR/G6II/13, dt.26-05-2014 నందు శ్రీజి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.23,812/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.23,812/-లను (ఇరవై మూడు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ జి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-103873/2014)

23/1798- శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.09-10-2013 నుండి ది.26-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ & మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CCF, Hypertension" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.5,485/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.393/MR/G6II/13, dt.04-

06-2014 నందు శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ5,185/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు.(K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.5,185/-లను (ఐదు వేల నూట ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-110821/2014)

24/1799- ది.07-05-2013 తేది, నెం.1/1335 గల స్థాయీ సంఘము వారి తీర్మానము చదవడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నందు, ది.03-08-2012 తేది, నెం.498 గల ప్రభుత్వ ఉత్తర్వుల యందు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని వృత్తి పన్ను కలెక్షను ఏజెంటుగా నియమించుట జరిగినదని తెలుపుచూ, మరియు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించే వరకు ప్రొఫెషన్ ట్యాక్సు కన్సల్టెంట్‌గా ఒక రిటైర్డు ఎ.సి.టి.ఓ., శ్రీ కె.రవికిరణ్ గారిని నెలకు రూ.20,000/-ల గౌరవ వేతనముపై ది.02-05-2013 నుండి ది.31-10-2013 వరకు నియమించుట జరిగియున్నది. తదుపరి ది.20-12-2013 నుండి తేది, నెం.1527/13 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు వారి సేవలను ది.02-11-2013 నుండి ది.30-04-2014 వరకు పొడిగించుట జరిగినది. సదరు ప్రొఫెషను టాక్సు కలెక్షను కొరకు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించుట జరిగియుండలేదు. 2013-2014 మరియు 2014-2015 సం.లలో ట్రెజరీ నందు డిపాజిట్ కాబడిన మొత్తము రూ.1071.36 లక్షలు (912.53 మరియు 158.83 లక్షలు) రికన్సైల్ చేయవలసియున్నది. ప్రొఫెషన్ టాక్సు కొరకు సపరేటు మాడ్యూల్ తయారు చేయబడి అందు చెల్లింపు వివరములు నమోదులకు చేయించవలసియున్నది. పై పనులు నిర్వహింపుచేయు విషయములో కన్సల్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ కె.రవికిరణ్ గారి సేవలు అత్యవసరమైయున్నందున వారి సేవలను మరియొక 6 నెలలు కాలము వరకు అనగా 02-05-2014 నుండి ది.30-10-2014 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ.20,000/-లపై పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కొరకు పంపిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ1-143782/2012)

25/1800- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము మరియు ఇందిరాక్రాంతి పథము (ఐ.కె.పి) అర్బన్ మెప్మా వారి కార్యక్రమములు మరియు ఇతర ప్రభుత్వసంక్షేమల పథకములు అమలు పరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు అర్బన్ కమ్యునిటీ డెవలప్‌మెంటు (UCD) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్దతిపై నెలకు రూ.17,000/- ల గౌరవ వేతనముతో మైకో ఫైనాన్స్ స్పెషలిస్టుగా పనిచేసియున్న శ్రీ సి.హెచ్.నారాయణరావు గారి సర్వీసు కాలపరిమితి స్థాయీ సంఘము తీర్మానము నెం.70, dt.24.11.2010 ప్రకారము ది.22.10.2011 తో ముగిసియున్నది. వారి కాలపరిమితి పొడిగింపునకు సంబంధించిన ఫైలు సర్క్యులేట్ చేయగా అందుపై పెర్ఫామెన్స్ రిపోర్టుతో సర్క్యులేట్ చేయవలసినదిగా ఆదేశించియున్నారు. తదుపరి Rc.U2-34459/2007 dt.21.12.2011 న గల ఉత్తర్వుల ద్వారా శ్రీ సి.హెచ్.నారాయణరావు గారి సర్వీసును ది. 1.12.2011 నుండి నిలుపుదల చేయడమైనది.

శ్రీ సి.హెచ్.నారాయణరావు గారికి ది. 22.10.2011 వరకు గౌరవ వేతనము నగర పాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించడము జరిగినది. ది. 23.10.2011 నుండి

30.11.2011 వరకు పనిచేసిన కాలమునకు గౌరవ వేతనము చేల్లించవలసియున్నది. కావున రూ. 22,100/- (5,100/- +17,000/-) నగర పాలక సంస్థ జనరల్‌ఫండ్సు నుండి చెల్లించు నిమిత్తము స్థాయీ సంఘమువారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-34459/2007)

26/1801- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ప్యాషన్‌బుల్ గార్మెంట్సు తయారీ నందు శిక్షణ ఇచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరచుటకు గాను విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగు కాంప్లెక్సు నందు 2005 నుండి మరియు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు 2వ అంతస్థు నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగు కాంప్లెక్సు చుట్టుగుంట నందు శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా 2005 నుండి 2009 వరకు రూ.6,000/- ల వేతనముతో ఆ తదుపరి ఇప్పటి వరకు అనగా 4 సంవత్సరములనుండి రూ. 7,000/-ల వేతనముతో పనిచేయుచున్నారు.

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు 2వ అంతస్థు నందు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్టక్టరుగా మార్చి 2011 నుండి ఇప్పటి వరకు అనగా 3 సంవత్సరముల నుండి రూ. 5,000/- ల వేతనముతో పనిచేయుచున్నారు.

పై తెలిపిన ఇద్దరు ఇన్‌స్టక్టర్లను స్థాయీ సంఘం వారి అనుమతితో ప్రతి 11 నెలలకు ఒకసారి చొప్పున కాలపరిమితి పొడిగించడమైనది.

స్థాయీ సంఘం వారి తీర్మానము నెం. 607, తేది: 03.11.2011 ప్రకారము పై తెలిపిన రెండు శిక్షణ కేంద్రములు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్టక్టరుగా నెలకు రూ. 7,000/- మరియు రూ. 5,000/- పై నియమించగా వారి కాలపరిమితి ది. 28.12.2013 తో ముగిసియున్నది.

పై తెల్పిన ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లు ప్రస్తుతము నిత్యావసర వస్తువుల రేట్లు పిల్లల ఫీజులు బాగా పెరిగియున్నందున తమ యందు దయతో గౌరవ వేతనము పెంచవలసినదిగా కోరియున్నారు.

కావున ఇన్‌స్ట్రక్టరుగా పనిచేయుచున్న శ్రీ కె.సత్యనారాయణగారు SISI, HYD & NIFT, HYD నందు ప్యాషనబుల్ గార్మెంట్స్ తయారీలో శిక్షణ పొందినట్లుగాను మరియు NIFT, HYD నందు 5 సం.లు ఇన్‌స్ట్రక్టరుగా పనిచేసినట్లుగా సర్టిఫికెట్సు ద్వారా తెలియుచున్నందున యు.సి.డి లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుచున్న జూనియర్ స్పెషలిస్టు గౌరవ వేతనముతో సమానముగా నెలకు రూ.10,000/- లు గాను మరియు అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టరుగా శ్రీమతి కె.వెంకట కనకదుర్గ గారు విజయవాడ నగర పాలక సంస్థ వారి కుట్టు ట్రైనింగు సెంటరు నందు శిక్షణ పొందియున్నందున వారి గౌరవ వేతనమును ఇన్‌స్ట్రక్టరుగా పనిచేయుచున్న శ్రీ కె.సత్యనారాయణ గారి వేతనముతో సమానముగా నెలకు రూ.7,000/- ల చొప్పున ఇన్‌స్ట్రక్టర్ల జీతమును పెంపుదల చేయుచు వారి కాలపరిమితి మరియొక 11 నెలలు కాలము పాటు అనగా 29.12.2013 నుండి 28.11.2014 వరకు పొడిగించుటకు మరియు వారి వేతనమును SJSRY నిధుల నుండి చెల్లించుటకు స్థాయీ సంఘమువారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-16388/2004)

27/1802- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరాక్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9,000/- చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10,000/- లు చెల్లించు పద్ధతిపై 2 జూనియర్ స్పెషలిస్టులను మరియు రూ.20,000/-లు చెల్లించు పద్ధతిపై స్పెషలిస్టు లైవ్‌లీహుడ్‌లను కృష్ణాజిల్లా సమాఖ్య వారు

విజయవాడ నగర పాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. నగర పాలక సంస్థ నందు ప్రస్తుతము 21 కమ్యునిటీ ఆర్గనైజర్లు ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.1448 తేది:5.9.2013 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము 18.07.2013 నుండి 17.06.2014 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.17.06.2014 తో ముగిసియున్నది. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్లకు జీతము 31.1.2014 వరకు చెల్లించుట జరిగినది.

సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమైవున్నందున ది. 18.06.2014 నుండి 17.05.2015 వరకు కాంట్రాక్టు కాలమును ఈ క్రింది చూపిన విధముగా మరియొక 11 నెలలపాటు పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కమ్యునిటీ ఆర్గనైజరు పేరు | కాంట్రాక్టు ముగియు తేది | ప్రతిపాదన పొడిగించు కాలము | గౌరవ వేతనము రూ. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | బి.సుబ్రమణ్యం | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 2 | ఎ .పి.యన్ సుగుణ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 3 | జి.యస్.సుజాత | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 4 | ఆర్.డి.వి.కిశోర్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 5 | కె.విద్యాసాగర్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 6 | సి.హెచ్.నాగమణి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 7 | యన్.యన్.వి.కనకదుర్గ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 8 | యం.కొండబాబు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 9 | బి.స్వాతి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 10 | కె.రాధాకుమారి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 11 | కె.శ్రీనివాసరావు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 12 | కె.స్వరూపరాణి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 13 | జె.సునీత | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 14 | పి.నాగలక్ష్మి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 15 | కె.విజయభవానీ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 16 | పి.కిరణ్మయి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 17 | డి.జ్యోతి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 18 | కంబాల బాబు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 19 | జి.ప్రసాద్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 20 | బి.నాగరయ్య | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 21 | ఆర్.లోకేశ్వరరావు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 22 | డి.పావని, జూ.స్పెషలిస్టు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 10,000/- |
| 23 | యల్.రవికుమార్, స్పెషలిస్టు, లైవ్‌లీహుడ్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 20,000/- |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించిన 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

21 x Rs.9,000/- x 11 = Rs. 20,79,000/-
1 x Rs.10,000/- x 11 = Rs. 1,10,000/-
1 x Rs. 20,000/- x 11 = Rs. 2,20,000/-
Rs.24,09,000/-

పై తెలిపిన 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు లైవ్‌లీహుడ్ సేవలను పై సూచింపబిన కాలములలో ఉపయోగించుకొనుటకు గాను మరియు వారికి 11 నెలల కాలమును గౌరవ వేతనము మొత్తము రూ. 24,09,000/- లు పైన తెలియచేసిన విధముగా నగర పాలక సంస్థ జనరల్‌ఫండ్స్ నుండి జిల్లా సమాఖ్య వారికి చెల్లించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-137147/2009)

28/1803- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 44 డివిజన్లలో చెత్తను వేయుటకు గాను 474 డంపరు బిన్స్ అవసరం ఆగుచున్నవి. వీటికి గాను ప్రస్తుతము 215 డంపరు బిన్స్‌లతో పని జరుగుచున్నది. పై సూచిక నందు CMOH గారు ఇంకను 250 డంపరు బిన్స్ అవసరం అగునని తెలియచేసినారు.

కావున పై సూచికను అనుసరించి మొదటి విడతగాను 100 Nos. డంపర్ బిన్స్ కొనుగోలు చేయుటకు అంచనా మొత్తం రూ. 41.72 లక్షలు ఖర్చు అగును. ఈ అంచనాలు 2013 - 14, SSR రేట్ల ప్రకారంగా తయారు చేయుటమైనది. మరియు ఈ ఖర్చును విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ జనరల్ ఫండు నిధుల నుండి ఖర్చు చేయుటకు, మరియు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు టెండరు ద్వారా పిలుచుటకు స్థాయి సంఘం వారికి వ్రాసిన ప్రియాంబుల్ ఆమోదం కొరకు ఉంచటమైనది. (Rc.$V_1$-124219/2014)

29/1804- ది.31-05-2013 వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ బి.యస్.వి.కె.యస్.ఆర్. ఆంజనేయులు, రిటైర్డు సహాయ ఇంజినీర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004323/P.2/501/2013-14, తేది.29-05-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.11,215/-ల చొప్పున ది.01-06-2013 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.5,47,503/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పించను రూ.11,215/-, పించను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.04-05-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:05-05-2020 నుండి నెలకు రూ.6,729/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ బి.యస్.వి.కె.యస్.ఆర్. ఆంజనేయులు, రిటైర్డు సహాయ ఇంజినీర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-130070/2013)

30/1805- ది.22-10-2013వ తేదీన మరణించిన శ్రీడి.కోటేశ్వరరావు, ధోబికి వారి భార్య అయిన శ్రీమతి డి.సుబ్బులుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004332/P.2/384/2014-15, తేది.20-06-2014 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబపించను లాభములను సిపార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.8,075/-ల చొప్పున ది.23-10-2013 నుండి,

2) మరణ పారితోషకము రూ.4,22,080/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.8,075/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.22-10-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:23-10-2020 నుండి నెలకు రూ.4,845/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి డి.సుబ్బులు, భర్త: లేటు డి.కోటేశ్వరరావు, (ధోబి)కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-152013/2013)

31/1806- ది.31-03-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీసి.హెచ్.సాంబశివరావు, రిటైర్డు బిల్లుకలెక్టరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004326/P.2/514/2014-15, తేది.03-06-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.9,015/-ల చొప్పున ది.01-04-2014 నుండి,

2) పదవీవిరమణ పారితోషకము రూ.4,85,942/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.9,015/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.09-12-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:10-12-2020 నుండి నెలకు రూ.5,409/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీసి.హెచ్.సాంబశివరావు, రిటైర్డు బిల్లుకలెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-101683/2013)

32/1807- ది.31-03-2012వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీయం.సాయిబాబు, రిటైర్డు సహాయ ఇంజనీరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004325/P.2/515/2014-15, తేది.05-06-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.14,975/-ల చొప్పున ది.01-04-2012 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.6,71,847/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.14,975/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.13-03-2019 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:14-03-2019 నుండి నెలకు రూ.8,985/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ యం.సాయిబాబు, రిటైర్డు సహాయ ఇంజనీరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-116700/2012)

33/1808- శ్రీ వై.ఆదినారాయణ, శానిటరీ మేస్త్రీ గారు, తన కుమారుడు చి|| చిన్మయానంద అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("ACUTE APPENDICITIS") ఆంధ్రా హాస్పిటల్స్, ప్రకాశం రోడ్డు, విజయవాడ నందు ది.8-2-2014 నుండి ది.11-02-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.49,937/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారి లేఖ నెం.394/MR/G6-II/2013, dt.28-5-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,000/-లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.20,000/-లు శ్రీ వై. ఆదినారాయణ, శానిటరీ మేస్త్రీ, కోడ్ నెం.5879 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F2-113919/2014)

34/1809- శ్రీమతి ఎ.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004298/P.2/29/2013-14, తేది.25-12-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిఫార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.8,075/-ల చొప్పున ది.01-07-2013 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.4,12,467/-లు ఒకే మొత్తము గాను,

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీమతి ఎ.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-152931/2013)

35/1810- ది.08-05-2012వ తేదీన మరణించిన శ్రీ ఎ.కె.కుమారస్వామి, శానిటరీ మేస్త్రీకి వారి భార్య అయిన శ్రీమతి ఎ.కె.సరళకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004333/P.2/582/2014-15, తేది.24-06-2014 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబపించను లాభములను సిఫార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.4,340/-ల చొప్పున ది.09-05-2012 నుండి,

2) మరణ పారితోషకము రూ.1,10,889/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.4,340/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.08-05-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:09-05-2020 నుండి నెలకు రూ.3,350/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి ఎ.కె.సరళ, భర్త: లేటు ఎ.కె.కుమారస్వామి, (శానిటరీ మేస్త్రీ)కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-116298/2014)

36/1811- ది.02-01-2012న చనిపోయిన శ్రీ కర్నాటి పొట్టియ్య, పి.హెచ్ వర్కరు గారి భార్య అయిన శ్రీమతి కర్నాటి జమలమ్మ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004297/P.2/42/2013-14, తేది.25-01-2014 నందు ఈ దిగువ తెల్పిన పదవీ మరణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ మరణ పారితోషికము రూ.3,38,201/-లు ఒకే మొత్తము గాను,

2) కుటుంబ పింఛను నెలకు రూ.7,220/-లు చొప్పున ది.03-01-2012 నుండి ది.02-01-2019 వరకు ఆ తదుపరి ది.03-01-2019 నుండి నెలకు రూ.4,332/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములు శ్రీమతి కర్నాటి జమలమ్మ గారికి మంజూరు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-157399/2013)

37/1812- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.31-05-2014తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**దీ.30-06-2014న జరుగు స్థాయీ సంఘ సమావేశములో ప్రత్యేక అధికారి గారి అనుమతితో ప్రవేశపెట్టబడు అదనపు అంశములు (Table Items)**

38/1813- కౌన్సిల్ వారి తీర్మానము నెం.55, తేది: 17-03-2011 మరియు ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Rt.No.1296 MA & UD (K2), Department, dt.18-9-2009 లను అనుసరించి విజయవాడ నగరాన్ని సోలార్ సిటీగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు తయారు చేయబడినవి. అందులో భాగంగా "విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాను" రూ.256.50 కోట్లకు తయారుచేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారికి సమర్పించి ఆమోదం పొందు స్థితిలో వున్నది. అందుకుగాను ప్రభుత్వము రూ.46.40 లక్షలను మంజూరుచేసి ముందుగా రూ.12.20 లక్షలను విడుదల చేయుట జరిగినది. భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారి ఆమోదం పొందిన తరువాత అమలుపరచుటకు, భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు "సోలార్ సెల్" ను ఏర్పాటుచేసి అందులో భాగంగా ఒక ఇంజనీరు గ్రాడ్యుయేట్‌ను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట అవసరము వచ్చినందున, శ్రీ AVNCDP గుర్రాజు గారిని ఒక సంవత్సర కాలంపాటు కాంట్రాక్టు బేసిస్‌పై నియమించుటకు, వారికి నెలకు రూ.15,000/-లు ఫిక్స్‌డ్ పే చెల్లించుటకు నియామక ఉత్తర్వులను దీ.17-04-2013న పంపుట జరిగినది. అందుపై శ్రీ AVNCDP గుర్రాజు గారు దీ.02-05-2013న విధులలో చేరినందున అనుమతించుట జరిగినది. అందుపై నియామకపు ఉత్తర్వులను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుతూ స్టాండింగ్ కమిటీ ముందుంచగా వారు దీ.13-07-13న జరిగిన స్థాయీ సంఘము తీర్మానము నెం.1/1357, తేది: 13-07-13 ద్వారా పై చర్యను ర్యాటిఫై చేయుట జరిగినది.

దీనిలో భాగంగా సదరు గ్రాడ్యుయేట్ ఇంజనీరు గారి కాంట్రాక్టు కాలము దీ.01-05-2014తో ముగిసినందున సదరు శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలమును ఒక సంవత్సరము పొడిగించుచూ, నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.16,500/-లు చెల్లించుటకు కమీషనరు గారు దీ.09-06-2014న ఆమోదము తెలిపియున్నందున, సదరు సోలార్ ఇంజనీరు వేతనము సోలార్ సెల్ నిర్వహణకు కేటాయించిన మొత్తంలో నుండి చెల్లించు అవకాశము వున్నందున, ఇది నగరపాలక సంస్థకు ఏ మాత్రం అదనపు భారము కానందున, శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలము ఒక సంవత్సరము పొడిగించుచూ నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.16,500/-లు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. (Rc.E3-114655/13).

39/1814- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పని వేళలు మినహాయించి), బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లైను మరియు గాంధీజి మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను దీ.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము దీ.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **దీ.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమీటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.**

సదరు పార్కింగ్ స్థలము యొక్క లీజుకాలము దీ.21-06-2014న పూర్తిఅయినది. కాని, సదరు లీజుదారుడైన శ్రీ యం.కొండలరావు గారు వివిధ కారణాలపై తనకు నష్టం వచ్చినదని, గౌ. హైకోర్టునందు W.P.No.1472/2014,

ది.29-05-2014 మరియు W.P.No.15976/2014, ది.11-06-2014న ప్రిట్ పిటిషన్స్ దాఖలు చేసిన మీదట సదరు పిటిషనర్‌చే దాఖలు చేయబడిన ది.19-05-2014 నాటి అర్జీపై ఉత్తర్వులను జారీచేయవలసినదిగాను మరియు సదరు లీజుదారుని ది.21-06-2014 వరకు లీజు కొనసాగించవలసినదిగాను అదే తేదిలోగా సదరు అర్జీదారుని అర్జీ పరిష్కరించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినందున సదరు కోర్టు ఉత్తర్వుల ప్రకారము ఉత్తర్వులను ది.21-06-2014న జారీ చేసి అదేరోజున సదరు పార్కింగ్ ప్రదేశమును స్వాధీనము చేసుకొనడమైనది.

సదరు పై పేర్కొనిన టెండరులను ది.12-06-2014న టెండరు కమిటి వారి సమక్షములో వేలము నిర్వహించిన తదుపరి టెండర్లను తెరువడమైనది. మరియు సదరు వివరములు ఈ క్రింది పట్టికనందు సమర్పించడమైనది.

**<u>న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పనివేళలు మినహాయించి),</u>**
**<u>బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లైను</u>**
**<u>మరియు</u>**
**<u>గాంధీజి మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములు</u>**

| వ. నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **శ్రీ పి.శరణ్ కుమార్** | **42,22,180** | **44,05,000** | **53,45,678** | **10,55,545** |
| 2 | శ్రీ పి.బాల కృష్ణ | 42,22,180 | 44,00,000 | 49,99,999 | 10,55,545 |
| 3 | శ్రీ యం.విజయ్ చంద్ | 42,22,180 | --- | 47,22,180 | 10,55,545 |
| 4 | శ్రీ జి.కన్నా రావు | 42,22,180 | --- | 48,05,555 | 10,55,100 |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.11,23,498=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ పి.శరణ్ కుమార్** గారికి న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పనివేళలు మినహాయించి), బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లేను మరియు గాంధీజి మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇవ్వబడినందున, హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి, సెక్షను 148 (1) ననుసరించి, స్థాయీ సంఘము వారి సమాచారము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.ఎన్2-125115/2014)

40/1815- విజయవాడ నగరపాలక సంస్థకు సర్కిల్-1 పరిధిలోగల **తమ్మిన పోతరాజు కళ్యాణ మండపము**, టేనర్‌పేటను శ్రీ కె.శ్రీనివాసరావు గారికి ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్‌సి.ఎ3-22184/2002, ది.04-02-2005 ప్రకారము ది.04-02-2005 నుండి ది.03-02-2008 వరకు 3 సంవత్సరముల కాలమునకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.17,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వబడినది.

తదుపరి సదరు కళ్యాణమండపము యొక్క లీజుకాలమును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.380, ది.25-12-2005 ప్రకారము ది.04-02-2008 నుండి ది.03-02-2011 వరకు 33 1/3% పెంచి, మరియొక 3 సంవత్సరములకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.23,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వడమైనది. మరియు తదుపరి లీజుకాలమును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.205, ది.04-03-2011 ప్రకారము ది.04-02-2011 నుండి ది.03-02-2014 వరకు 33 1/3% పెంచి, మరియొక 3 సంవత్సరములకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.31,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వడమైనది. ఇప్పటి వరకు 9 సంవత్సరములు లీజు కాలము పూర్తిఅయినది కావున మరియొక 3 సంవత్సరములపాటు లీజుకాలము పొడిగించవచ్చును.

మరియు తదుపరి మూడు సంవత్సరములకు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఆర్‌టి. నెం.535 యం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.నెం.791, ది.01-07-2002 ప్రకారము మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.04-02-2014 నుండి ది.03-02-2017 వరకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3 % పెంపుదల చేసి, సంవత్సరమునకు అద్దె రూ.41,332/-లు మరియు సర్వీసు టాక్స్ చెల్లించవలెను.

సదరు కళ్యాణ మండపమును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.500/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N4-100254/2008)

సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ టి. రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జ్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా
వారికి.

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.30-06-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జ్.

<u>ది.30-06-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు</u>

| | |
|---|---|
| 1/1776 నుండి<br>36/1811 వరకు | ఆమోదించడమైనది. |
| 37/1812 | రికార్డు చేయడమైనది. |
| అదనపు అంశములపై తీర్మానములు | |
| 38/1813 నుండి<br>40/1815 వరకు | ఆమోదించడమైనది. |

సం./- టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జ్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం.రఘునందన రావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ అంశములపై నిర్ణయము కొరకు ది.30-06-2014న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/1776- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, కేదారేశ్వర పేట నందు గల మ్యాంగో మార్కెట్ కళ్యాణమండమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి ది.01-02-2007 నుండి 31-01-2010 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.298, తేది.04-01-2007 ప్రకారము సంవత్సరమునకు లీజు సొమ్ము రూ.3,00,699/-లు చెల్లించు పద్దతిపై రోజుకు రూ.4,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు యివ్వబడినది.

మరియు మరియొక 3సం.ల కాలము అనగా ది.01-02-2010 నుండి 31-01-2013 వరకు 33.33% చొప్పున పెంపుదల చేసి రూ.4,01,000/-లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.355, తేది.12-11-2009 నందు ఆమోదించబడినది. కావున లీజుదారుడు మొత్తము లీజు చెల్లించియున్నారు.

లీజుకాలము ది.31-01-2013తో పూర్తి అయినందున మరియొక 3 సం.లు 33.33% పెంపుదల చేయుచూ సంవత్సరమునకు రూ. రూ.5,34,653/- లు చెల్లించవలసియున్నది.

మరియు ఆఫీసు వారి యు.ఓ.నోట్ నెం.Rc.EII-142701/2012, ది.11-11-2010 ప్రకారము ది.01-10-2011 నుండి 30-09-2012 మధ్య కాలములో సదరు కళ్యాణమండపమునందు మొదటి అంతస్థును నిర్మాణము చేపట్టినారు. సదరు నిర్మాణము ఇంకనూ పూర్తిఅయిఉండలేదు. కావున లీజుదారునికి, పై తెల్పిన కాలమునకు చెల్లించవలసిన అద్దెను మినహాయించడమైనది.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.పూర్ణచంద్రరావు గారికి కేదారేశ్వర పేట నందు గల మ్యాంగో మార్కెట్ కళ్యాణమండమును నిర్వహించుకొనుటకు, లీజు కాలము ది.01-02-2007 నుండి లీజుకు యివ్వబడినది. సదరు లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజు కాలము మరియొక 3 సంవత్సరములకు అనగా ది.01-02-2013 నుండి ది.31-01-2016 వరకు పెంచుచూ, ప్రస్తుతము ఉన్న లీజు మొత్తముపై 33 1/3% పెంచుటకు లీజుదారుడు అంగీకరించి నందున సంవత్సరమునకు రూ.5,34,653/-లు చొప్పున మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణమండమును లీజుకు ఇచ్చు విషయములో మరియు సదరు కళ్యాణమండపము యొక్క మొదటి అంతస్థు నిర్మాణమును ది.01-10-2011 నుండి 30-09-2012 వరకు, ఒక సంవత్సర కాలము పాటు అద్దె మినహాయింపు విషయముపై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-443/2002)

2/1777- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, గాంధినగర్‌లో గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారికి ది.14-7-2008 నుండి 13-7-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.116 , తేది.26-6-2008 ప్రకారము సంవత్సరమునకు లీజు సొమ్ము రూ.7,03,000/-లు చెల్లించు పద్దతిపై రోజుకు రూ.5,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు యివ్వబడినది.

ది.25-6-2011 తేది గల తన అర్జీలో శ్రీ అల్లం పూర్ణచంద్రరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది. !3-7-2011 తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

మరియు మరియొక 3సం.ల కాలము అనగా ది.14-07-2011 నుండి 13-07-2014 వరకు 33.33% చొప్పున పెంపుదల చేసి రూ.9, 46,500/-లు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం1555, తేది.23-01-2014 నందు ఆమోదించబడినది. కావున లీజుదారుడు మొత్తము లీజు చెల్లించియున్నారు.

సదరు లీజుదారుడు లీజు పెంపుదల పై హైకోర్టుకు వెళ్ళగా కోర్టు వారు W.P.No.26286/2011, dt.20-09-2011 ద్వారా ఇన్‌టిరియమ్ ఆర్డర్ తేది.20-09-2011 నందు తదుపరి ఆదేశములు ఇచ్చు వరకు సదరు కళ్యాణ మండపము లీజుకు సదరు లీజుదారుని ప్రస్తుత అద్దెపై 33 1/3% పెంపుదల చేసి చెల్లించవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు.

కావున కోర్టువారు ఇందుపై జారీ చేయు తదుపరి ఆదేశములు వచ్చు వరకు లేనిచో పైన జారీ చేసిన ఇంటిరియమ్ ఆర్డరు రద్దుపరుచు వరకు లీజుకాలము ది.13-07-2014తో పూర్తి అవనున్న కారణముగా సదరు లీజుదారునికి 1 సంవత్సర కాలము లీజును 11.11% పెంపుదల చేయుచూ, సంవత్సరమునకు లీజు మొత్తముగా రూ.10,51,656/-లు చెల్లించవలసియున్నది.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ ఎ.పూర్ణచంద్రరావు గారికి కందుకూరి కళ్యాణమండపము, గాంధీనగర్ నిర్వహించుకొనుటకు లీజు కాలము ది.14-7-2008 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజుదారునికి లీజు కాలమును ఒక(1) సంవత్సరము పాటు అనగా ది.14-7-2014 నుండి 13-7-2015 వరకు పెంచుచూ,ప్రస్తుతము ఉన్న లీజు మొత్తముపై 11.11% పెంచుటకు లీజుదారుడు అంగీకరించి నందున సంవత్సరమునకు రూ.10,51,656/-లు చొప్పున మరియు అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణమండమును లీజుకు ఇచ్చు విషయమై స్థాయీ సంఘము వారి ముందు ఉంచుతూ ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్4-22184/2002)

3/1778- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్‌సింగ్‌నగరులో గల షాధీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.408, తేది.16-2-2008 ప్రకారము లీజుకు ఇవ్వబడినది.

ది.4-3-2011 తేది గల తన అర్జీలో శ్రీ కె.సాంబశివరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది.21-4-2011తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

అజిత్‌సింగ్ నగరులో గల షాధీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి 27-9-2004 నుండి 26-9-2007 వరకు లీజు మొత్తము సంవత్సరమునకు రూ.83,000/-లు చొప్పున లీజుకివ్వబడినది. సదరు షాధీఖానాను సివిల్ సప్లయి ఆఫీసు వారు డి.పి.యల్.సెంటర్లను నిర్వహించుటకు రేషను కార్డుల పంపిణీ నిమిత్తము ఉపయోగించుకొనియున్నందున కాంపెన్‌సేషన్‌గా 208 రోజులు అధికారుల ఉత్తర్వుల ప్రకారము లీజుకాలమును 27-9-2007 నుండి 21-4-2008 వరకు పొడిగించడమైనది. తదుపరి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు 33 1/3% అద్దె పెంపుదల పై సంవత్సరమునకు లీజు మొత్తమునకు రూ.1,10,700/-ల చొప్పున లీజుకు ఇవ్వబడినది. మరియు లీజుకాలమును మరియొక 3 సంవత్సరములకు అనగా ది.22-04-2011 నుండి ది.21-04-2014 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.1535, dt.20-12-2013 ప్రకారముగా రూ.1,47,600 సంవత్సరమునకు 33 1/3% అద్దె పెంపుదల పై లీజు పొడిగించడమైనది. లీజు మొత్తము బకాయి లేకుండా చెల్లించియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్ నెం.535 తేది.8-7-1998 మరియు జి.ఒ.నెం.791 ది.1-7-2002 ప్రకారము లీజు కాలమును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల పై లీజు పొడిగించవచ్చును.

ఇందుపై తెలియజేయునది ఏమనగా, శ్రీ కొత్త సాంబశివరావు గారికి షాదిఖానా ఫంక్షన్ హాలును (అజిత్ సింగ్ నగర్) నిర్వహించుకొనుటకు లీజు కాలము ది.29-4-2004 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు వున్నందున, సదరు లీజు కాలము మరియొక 3 సంవత్సరములకు అనగా ది.22-4-2014 నుండి 21-4-2017 వరకు పెంచుతూ, ప్రస్తుతము ఉన్న లీజు సొమ్ముపై 33 1/3% పెంచుచూ, అనగా

రూ.1,96,795/-లు సంవత్సరమునకు అద్దెతో పాటుగా అమలులో ఉన్న సర్వీసు టాక్సు మరియు ఇతర ఛార్జీల చెల్లింపుపై సదరు కళ్యాణ మండపము లీజుకు ఇచ్చు విషయములో స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్4-1645 / 2003)

4/1779- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యన్.టి.ఆర్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 43 | 216 | I.LAXMI SAMRAJYAMMA | 01-05-2005 | 30-04-2014 | 01-05-2014 to 30-04-2017 | 4725 | 6300 |
| 2 | 53 | 288 | MUKESH KUMAR | 30-06-2005 | 29-06-2014 | 30-06-2014 to 29-06-2017 | 6300 | 8400 |
| 3 | 66 | 204 | B.SRINIVAS | 07-05-2003 | 06-05-2014 | 07-05-2014 to 06-05-2017 | 2268 | 3024 |
| 4 | 98 | 132 | UPPU SRINU | 18-07-2005 | 17-07-2014 | 18-07-2014 to 17-07-2017 | 2049 | 2732 |
| 5 | 99 | 132 | K VENKATA DURGA RAO | 19-05-2005 | 18-05-2014 | 19-05-2014 to 18-05-2017 | 1513 | 2017 |

(Rc.N3-106939-2014).

5/1780- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎ.యం.సి కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 15 | 288 | K.SUBRAHMANYESWARA RAO | 31-10-2003 | 30-10-2012 | 31-10-2012 to 30-10-2015 | 17066 | 22754 |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
|---|---|---|---|---|---|---|---|---|
| 2 | 36 | 288 | S.RUKHMINAMMA | 06-11-1998 | 05-11-2003 | 06-11-2003 to 05-11-2006 | 14181 | 18908 |
| 3 | 40 | 288 | SYED MD.ALI | 18-07-2010 | 17-07-2013 | 18-07-2013 to 17-07-2016 | 5500 | 7333 |

(Rc.N3-106985/2014).

6/1781- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన దమ్మాలపాటి రామరావు వెజిటబుల్ మార్కెట్ నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 85.85 | N SRINIVASA RAO | 24-06-2005 | 23-06-2014 | 24-06-2014 To 23-06-2017 | 1184 | 1579 |
| 2 | 4 | 85.85 | R.BRAHMANAND ACHARYULU | 20-06-2011 | 19-06-2014 | 20-06-2014 To 19-06-2017 | 890 | 1187 |
| 3 | 7 | 85.85 | B VIJAYA KUMARI | 01-07-2008 | 30-06-2014 | 01-07-2014 To 30-06-2017 | 867 | 1156 |
| 4 | 11 | 85.85 | SK.BASHA | 01-07-2008 | 30-06-2014 | 01-07-2014 To 30-06-2017 | 867 | 1156 |
| 5 | 19 | 85.85 | M JAYA SEKHAR | 18-05-2011 | 17-05-2014 | 18-05-2014 To 17-05-2017 | 1185 | 1579 |

(Rc.N3-106931/14).

7/1782- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మధురానగర్ షాపింగ్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజు కాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు/షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి

సూచన చదవటమైనది.

| Sl No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 99 | N.DURGA SRINIVAS | 25-01-2008 | 24-01-2014 | 25-01-2014 | 712 | 969 |
| 2 | 5 | 99 | V KARTHIK | 25-03-2008 | 24-03-2014 | 25-03-2014 | 1219 | 1625 |
| 3 | 13 | 99 | G VENKATESWARA RAO | 15-05-2006 | 14-05-2012 | 15-05-2012 | 533 | 711 |
| 4 | 20 | 99 | A SEETHARAMAIAH | 09-08-2005 | 08-08-2014 | 09-08-2014 | 1219 | 1626 |

(Rc.N3-106941/2014).

8/1783- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శ్రీ కృష్ణ దేవరాయ షాపింగ్ కాంప్లెక్సు నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.

| Sl No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | FF18 | 131.25 | T.SUBRAHMANYESWARA RAO | 03-06-2011 | 02-06-2014 | 03-06-2014 TO 02-06-2017 | 1500 | 2000 |
| 2 | SF13 | 131.25 | I SRINIVASA RAO | 05-07-2011 | 04-07-2014 | 05-07-2014 TO 04-07-2017 | 1150 | 1533 |

(Rc.N3-106932/2014).

9/1784- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గుజ్జల సరళా దేవి కళ్యాణ మండపము నందు లీజుకివ్వబడిన, ఈ క్రింది పట్టికలో పేర్కొన్న లీజుదారుని 3 సం.ల లీజుకాలము పూర్తి కానున్నందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సం.ల లోపున ఉండి, గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపు / షాపులను మొదటిసారి కేటాయింపు చేయబడినందున, జి.ఓ.ఆర్.టి. నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న అద్దెపై, 33 1/3% అద్దె పెంపుదల చేసి, లీజును మరి మూడు సం.ల కాలమునకు ఈ క్రింది పట్టికలో పేర్కొనిన వివరముల ప్రకారము పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి

సూచన చదవటమైనది.

| Sl. No. | Shop No. | Extent of Shop in Sq. ft. | Name of the Lessee | Lease starting dt. | Present Lease expiry dt. | Lease period to be renewed | Present Rent Rs. | On 33 1/3% rent enhancement Rs. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 34 | 110.25 | SK MAHABOOB | 01-07-2011 | 30-06-2014 | 01-07-2014 TO 30-06-2017 | 333 | 444 |

(Rc.N3-106929/2014).

10/1785- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **ది.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమీటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.** సదరు టెండరు నందు శ్రీ ఎ.యన్.యం శేఖర్ గారు హెచ్చుపాటదారుడైన ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

**అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము:-**

| వ.నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ లంక వసంత రావు | 4,64,440 | 4,66,440 | 4,69,440 | 1,16,110 |
| **2** | **శ్రీ ఎ.యన్.యం.శేఖర్** | **4,64,440** | **4,65,440** | **4,79,559** | **1,16,110** |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.15,119=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ ఎ.యన్.యం.శేఖర్** గారికి అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-125116/2014)

11/1786- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **ది.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమీటీ వారి ఆధ్వర్యములో బహిరంగవేలము నిర్వహించి టెండర్లు**

**తెరవడమైనది.** సదరు టెండరు నందు శ్రీ వి.ఈశ్వర రావు హెచ్చుపాటదారుడైన ఆఫరు చేసిన గుడ్‌విల్ వివరములు క్రింది పట్టికలో చూపబడినవి.

**బ్రహ్మానందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశము:-**

| వ.నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **శ్రీ వి.ఈశ్వరరావు** | **1,91,108** | **2,00,000** | **2,43,000** | **47,777** |
| 2 | శ్రీ పి.రామారావు | 1,91,108 | 1,99,000 | 2,07,900 | 47,777 |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.51,982=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ వి.ఈశ్వరరావు** గారికి బ్రహ్మానందరెడ్డి సెల్లార్ పార్కింగ్ ప్రదేశములో పార్కింగ్ ఫీజును వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇచ్చుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.ఎన్2-125117/2014)

12/1787- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సీతన్న పేట కమ్యూనిటీ హాలును** స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరకాలము లీజుకిచ్చుటకు గాను ది.30-05-2014న గల టెండరు కం బహిరంగ వేలము నోటీసును ది.24-05-2014న ఆంధ్రప్రభ దినపత్రిక, సిటి ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.30-05-2014న టెండరు కం బహిరంగ వేలమును నిర్వహించడమైనది. సదరు టెండరు వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వరుస సంఖ్య | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అద్దె సం.నకు రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన అద్దె మొత్తము సం.నకు రూ. | బహిరంగవేలములో ఆఫరు చేసిన మొత్తము సం.నకు రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **జి.సుదర్శన రావు** | **6,97,700** | **7,39,000** | **7,32,000** | Highest Bidder. |
| 2 | కె.సరోజ రాణి | 6,97,000 | 6,98,400 | 7,35,000 | |

పై తెల్పిన పట్టికనందు 1730 చ.అ.ల విస్తీర్ణము గల **సీతన్న పేట కమ్యూనిటీ హాలునకు** ఇద్దరు టెండరుదారులు టెండరు కం బహిరంగ వేలములో పాల్గొనినారు. వారిలో **జి.సుదర్శన రావు** గారు హెచ్చు మొత్తములో అనగా రూ.**7,39,000/-**లు ఆఫరు చేసియున్నారు.

కనుక సదరు కమ్యూనిటీ హాలును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్ఠముగా రూ.5000/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, స్వాధీనము చేసిన నాటి నుండి ఒక సంవత్సర కాలమునకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.(Rc. N4-120416/2014).

13/1788- శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.12-08-13 నుండి 16-01-2014 వరకు "CAD Acute Inferior Wall Myocardial Infraction" ట్రీట్‌మెంటు నిమిత్తము హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియయపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.6,835/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.181/MR/G6-II/13, తేది.26-05-2014 నందు శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.6,635/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.6,635/-లను (ఆరు వేల ఆరు వందల ముప్పైఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ సిహెచ్.శివరామిరెడ్డి, జూనియర్ అసిస్టెంటు, విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతికోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C24-104758/2014)

14/1789- శ్రీమతి బి.కాంతమ్మ రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తేది: 22-01-2014న గల అర్జీ నందు తన కుమార్తె అయిన శ్రీమతి బి.విజయలక్ష్మికి ఆంధ్రా హాస్పిటల్స్ (భవానీపురం) ప్రైవేట్ లిమిటెడ్, విజయవాడ నందు ది.29-09-2013 నుండి ది.30-09-2013 వరకు "RTA Minor Head Injury, multiple Facial Abrasions" ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నారనియూ, అందు నిమిత్తము రూ.12,317/-లు ఖర్చు చేసిన మొత్తమును మెడికల్ రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతోపాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ ఆర్‌సి.నెం.144/MR/G6-II/13, తేది.21-05-2014 నందు శ్రీమతి బి.కాంతమ్మ, రికార్డు అసిస్టెంటు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.12,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. & F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.12,000/-లను (పన్నెండు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.కాంతమ్మ, రికార్డు అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C24-103469/2014)

15/1790- శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరు ది.06-03-2014 న గల అర్జీనందు తను హృద్రోగమునకు ప్రవీణ్ కార్డియాక్ సెంటర్, విజయవాడ నందు ది.18-10-2013 నుండి ది.21-01-2014 వరకు ఔట్ పేషెంటుగా చికిత్స చేయించుకొనినందున వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.6,486/-లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ ఆర్.సి.నెం.329/MR/G6-II/13, తేది.2-6-14 నందు శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ ఖర్చుల క్రింద రూ.6,486/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం.యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి సిపార్సు చేసినారు.

సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.6,486/-లను (ఆరు వేల నాలుగువందల ఎనభై ఆరు రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ వి. శ్రీనివాసరావు, వర్కు ఇన్స్పెక్టరుకు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.C5-110924/2014).

16/1791- శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్ గారు తనకు పూర్ణా హార్ట్ ఇన్స్టిట్యూట్ నందు "C.A.D., Chroniocstable Angina TMT Positive, Good LV Function, Hypertensive, Diabetic, CAG, TVD, CABG" చికిత్స నిమిత్తము మెడికల్ రీయింబర్సుమెంటుకు అయిన ఖర్చు రూ. 9,500/- + 2,00,000/- మంజూరు చేయుట గురించి.

శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్ ది.22-03-2014న గల అర్జీనందు తను పూర్ణా హార్ట్ ఇన్స్టిట్యూట్, విజయవాడ నందు "C.A.D., Chroniocstable Angina TMT Positive, Good LV Function, Hypertensive, Diabetic, CAG, TVD, CABG" కు ది.04-01-2014న యాంజియోగ్రామ్ మరియు ది.19-1-14 నుండి ది.29-01-14 వరకు చికిత్స చేయించుకున్నానని తెలుపుతూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,34,619/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి లేఖలు యల్.డిస్.నెం.20281(1)/MA-E/2014, తేది.05-05-2014 మరియు యల్.డిస్.నెం. 20281(2)/ MA-E/2014, తేది.05-05-2014 నందు శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం. యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.9,500/- మరియు 2,00,000/-లు చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

అందుపై, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.9,500/- మరియు 2,00,000/-లు లను (తొమ్మిది వేల ఐదు వందలు మరియు రెండు లక్షల రూపాయిలు మాత్రమే) శ్రీ టి.రాజారావు, ట్యాపు ఇన్స్పెక్టర్‌కు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-114095/2014).

17/1792- శ్రీ డి.పి.యస్.ఆర్. ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరు ది.27-01-2014న గల అర్జీనందు తను పూర్ణా హార్ట్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ నందు "C.A.D., Chroniocstable Angina TMT, Diabetic CABG"కు ది.30-09-2013 నుండి ది.09-10-2013 వరకు చికిత్స చేయించుకున్నానని తెలుపుతూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.2,07,726/-లు రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి లేఖ యల్.డిస్.నెం.8733(1)/MA-E/2014, తేది.23-03-2014 నందు శ్రీ డి.పి.యస్.ఆర్. ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 మరియు జి.వో.యం. యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.03.2005, జి.వో.యం. యస్.నెం.403, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటుల ననుసరించి మెడికల్ ఖర్చుల క్రింద రూ.2,00,000/-లు చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

అందుపై, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయిలు మాత్రమే) శ్రీ డి.పి.యస్.ఆర్.ప్రసాదు, వర్కు ఇన్స్పెక్టరుకు మెడికల్ రీయింబర్సుమెంటు నిమిత్తము చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C5-104207/2014).

18/1793- శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారు తనకు గీతా ముళ్లపూడి ఇంటర్నేషనల్ హై టెక్నాలజీ డెంటల్ హాస్పటల్, రాజమండ్రి నందు “Advance Full mouth F/9 surgery Cbone FPD” చికిత్స చేయించుకున్నాననియూ వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.10,100/- లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులు జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజీ మరియు హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు, వారి యొక్క లేఖ నెం. Rc. No.33/ GDC /ACH/2014, Dt.07-04-2014 నందు శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారి మెడికల్ ఖర్చుల క్రింద జి.ఓ.యం.యస్.నెం.105, HM & FW (K1) డిపార్టుమెంటు, Dt.15-03-2005 ప్రకారము రూ.10,000/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజీ మరియు హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.10,000/-లను (పది

వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ జి.యస్.వి.వి.యస్.యస్.యన్.వి. ప్రసాదు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C4-159795/2013).

19/1794- శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 గారు తన భార్య శ్రీమతి కె.రూపలత గారికి వాసన్ ఐ కేర్ హాస్పటల్ నందు కుడి కంటికి సంబంధించి కాటరాక్ట్ శస్త్ర చికిత్స చేయించినాననియూ సదరు వైద్యము నిమిత్తము ఖర్చుచేసిన మొత్తము రూ.20,266/- లు రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులు జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి పంపగా, వారు, వారి యొక్క లేఖ నెం. 5389/MR/G611/13, Dt.01-02-2014 నందు శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 గారి భార్య శ్రీమతి కె.రూపలత గారి మెడికల్ ఖర్చుల క్రింద జి.ఓ.యం.యస్.నెం.74, HM & FW (K1) డిపార్టుమెంటు, Dt.15-03-2005 ప్రకారము రూ.14,000/-లు చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా తెలియజేసిన మొత్తము రూ.14,000/-లను (పధ్నాలుగు వేల రూపాయిలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు క్రింద శ్రీ కె.ప్రకాష్, ఆర్.జి.యం. కోడ్ నెం.4275 వారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C4-155575/2013).

20/1795- శ్రీసి.హెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.02-02-2014 నుండి ది.12-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము యాపిల్ డెంటల్ కేర్, విజయవాడ నందు "Consultation Charge, 12 units fixed metal ceramic bridge chage" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.21,700/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.33/GDCH/Actt/2014, dt.22-05-2014 నందు శ్రీసిహెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక ప్రిన్సిపల్, గవర్నమెంటు డెంటల్ కాలేజ్ & హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీసిహెచ్.బాబూరావు, రిటైర్డు బిల్లుకలెక్టరు విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-114311/2014)

21/1796- శ్రీ సయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.20-02-2014 నుండి ది.23-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము యస్.వి ఆర్.న్యూరో & ట్రామా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "(VBI) Neuro Problem" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు

వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.23,449/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.395/MR/G6II/13, dt.04-06-2014 నందు శ్రీసయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.15,577/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.15,577/-లను (పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీసయ్యద్ ఫరీద్, రిటైర్డు వాచ్‌మెన్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-113387/2014)

22/1797- శ్రీజి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.06-12-2013 నుండి ది.20-12-2013 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము సెంట్ ఆన్స్ హాస్పిటల్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి “severe PAN, ASD, LVF, HTN, DM AFT” కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.32,604/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.180/MR/G6II/13, dt.26-05-2014 నందు శ్రీజి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.23,812/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.23,812/-లను (ఇరవై మూడు వేల ఎనిమిది వందల పన్నెండు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ జి.పి.ఎడ్వర్డ్, రిటైర్డు సూపరింటెండెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది.(Rc.C11-103873/2014)

23/1798- శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు ది.09-10-2013 నుండి ది.26-02-2014 వరకు తను ట్రీట్‌మెంటు నిమిత్తము డా.రమేష్ కార్డియాక్ & మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ లిమిటెడ్, విజయవాడ నందు ఇన్‌పేషంటుగా చేరి "CCF, Hypertension" కు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.5,485/-లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు. దరిమిలా అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.393/MR/G6II/13, dt.04-

06-2014 నందు శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ5,185/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం. &F.W(K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు.(K1)డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం.105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW(K1) Dept., dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.5,185/-లను (ఐదు వేల నూట ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీయన్.వి.నారాయణరావు, రిటైర్డు రికార్డు అసిస్టెంట్ విజయవాడ నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూవచ్చిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C11-110821/2014)

24/1799- ది.07-05-2013 తేది, నెం.1/1335 గల స్థాయీ సంఘము వారి తీర్మానము చదవడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము నందు, ది.03-08-2012 తేది, నెం.498 గల ప్రభుత్వ ఉత్తర్వుల యందు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారిని వృత్తి పన్ను కలెక్షను ఏజెంటుగా నియమించుట జరిగినదని తెలుపుచూ, మరియు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించే వరకు ప్రొఫెషన్ ట్యాక్సు కన్సల్టెంట్‌గా ఒక రిటైర్డు ఎ.సి.టి.ఓ., శ్రీ కె.రవికిరణ్ గారిని నెలకు రూ.20,000/-ల గౌరవ వేతనముపై ది.02-05-2013 నుండి ది.31-10-2013 వరకు నియమించుట జరిగియున్నది. తదుపరి ది.20-12-2013 నుండి తేది, నెం.1527/13 గల స్థాయీ సంఘము వారి తీర్మానము నందు వారి సేవలను ది.02-11-2013 నుండి ది.30-04-2014 వరకు పొడిగించుట జరిగినది. సదరు ప్రొఫెషను టాక్సు కలెక్షను కొరకు పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించుట జరిగియుండలేదు. 2013-2014 మరియు 2014-2015 సం.లలో ట్రెజరీ నందు డిపాజిట్ కాబడిన మొత్తము రూ.1071.36 లక్షలు (912.53 మరియు 158.83 లక్షలు) రికన్సైల్ చేయవలసియున్నది. ప్రొఫెషన్ టాక్సు కొరకు సపరేటు మాడ్యూల్ తయారు చేయబడి అందు చెల్లింపు వివరములు నమోదులకు చేయించవలసియున్నది. పై పనులు నిర్వహింపుచేయు విషయములో కన్సల్టెంట్‌గా పనిచేయుచున్న శ్రీ కె.రవికిరణ్ గారి సేవలు అత్యవసరమైయున్నందున వారి సేవలను మరియొక 6 నెలలు కాలము వరకు అనగా 02-05-2014 నుండి ది.30-10-2014 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న గౌరవ వేతనము రూ.20,000/-లపై పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కొరకు పంపిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎ1-143782/2012)

25/1800- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము మరియు ఇందిరాక్రాంతి పధము (ఐ.కె.పి) అర్బన్ మెప్మా వారి కార్యక్రమములు మరియు ఇతర ప్రభుత్వసంక్షేమల పథకములు అమలు పరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు అర్బన్ కమ్యునిటీ డెవలప్‌మెంటు (UCD) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.17,000/- ల గౌరవ వేతనముతో మైక్రో ఫైనాన్స్ స్పెషలిస్టుగా పనిచేసియున్న శ్రీ సి.హెచ్.నారాయణరావు గారి సర్వీసు కాలపరిమితి స్థాయీ సంఘము తీర్మానము నెం.70, dt.24.11.2010 ప్రకారము ది.22.10.2011 తో ముగిసియున్నది. వారి కాలపరిమితి పొడిగింపునకు సంబంధించిన ఫైలు సర్క్యులేట్ చేయగా అందుపై పెర్ఫామెన్స్ రిపోర్టుతో సర్క్యులేట్ చేయవలసినదిగా ఆదేశించియున్నారు. తదుపరి Rc.U2-34459/2007 dt.21.12.2011 న గల ఉత్తర్వుల ద్వారా శ్రీ సి.హెచ్.నారాయణరావు గారి సర్వీసును ది. 1.12.2011 నుండి నిలుపుదల చేయడమైనది.

శ్రీ సి.హెచ్.నారాయణరావు గారికి ది. 22.10.2011 వరకు గౌరవ వేతనము నగర పాలక సంస్థ జనరల్ ఫండ్సు నుండి చెల్లించడము జరిగినది. ది. 23.10.2011 నుండి

30.11.2011 వరకు పనిచేసిన కాలమునకు గౌరవ వేతనము చేల్లించవలసియున్నది. కావున రూ. 22,100/- (5,100/- +17,000/-) నగర పాలక సంస్థ జనరల్‌ఫండ్సు నుండి చెల్లించు నిమిత్తము స్థాయీ సంఘమువారి ఆమోదము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-34459/2007)

26/1801- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులకు మరియు నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కల్పించు నిమిత్తము రెడీమేడ్ ఫ్యాషన్‌బుల్ గార్మెంట్సు తయారీ నందు శిక్షణ ఇచ్చుట మరియు తద్వారా వారి ఆర్థిక స్థితిగతులను అభివృద్ధి పరచుటకు గాను విజయవాడ నగర పాలక సంస్థ ఆధ్వర్యములో బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగు కాంప్లెక్సు నందు 2005 నుండి మరియు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు 2వ అంతస్థు నందు 2011 నుండి రెండు శిక్షణా కేంద్రములు ఏర్పాటు చేయబడి నిర్వహించబడుచున్నవి.

బ్రహ్మానందరెడ్డి నగర్ షాపింగు కాంప్లెక్సు చుట్టుగుంట నందు శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా 2005 నుండి 2009 వరకు రూ.6,000/- ల వేతనముతో ఆ తదుపరి ఇప్పటి వరకు అనగా 4 సంవత్సరములనుండి రూ. 7,000/-ల వేతనముతో పనిచేయుచున్నారు.

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం కాంప్లెక్సు 2వ అంతస్థు నందు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్టక్టరుగా మార్చి 2011 నుండి ఇప్పటి వరకు అనగా 3 సంవత్సరముల నుండి రూ. 5,000/- ల వేతనముతో పనిచేయుచున్నారు.

పై తెలిపిన ఇద్దరు ఇన్‌స్టక్టర్లను స్థాయీ సంఘం వారి అనుమతితో ప్రతి 11 నెలలకు ఒకసారి చొప్పున కాలపరిమితి పొడిగించడమైనది.

స్థాయీ సంఘం వారి తీర్మానము నెం. 607, తేది: 03.11.2011 ప్రకారము పై తెలిపిన రెండు శిక్షణ కేంద్రములు నిర్వహించుటకు కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ కె.సత్యనారాయణ, ఇన్‌స్ట్రక్టరుగా మరియు శ్రీమతి కె.వెంకట కనకదుర్గ, అసిస్టెంటు ఇన్‌స్టక్టరుగా నెలకు రూ. 7,000/- మరియు రూ. 5,000/- పై నియమించగా వారి కాలపరిమితి ది. 28.12.2013 తో ముగిసియున్నది.

పై తెల్పిన ఇద్దరు ఇన్‌స్ట్రక్టర్లు ప్రస్తుతము నిత్యావసర వస్తువుల రేట్లు పిల్లల ఫీజులు బాగా పెరిగియున్నందున తమ యందు దయతో గౌరవ వేతనము పెంచవలసినదిగా కోరియున్నారు.

కావున ఇన్‌స్ట్రక్టరుగా పనిచేయుచున్న శ్రీ కె.సత్యనారాయణగారు SISI, HYD & NIFT, HYD నందు ఫ్యాషనబుల్ గార్మెంట్స్ తయారీలో శిక్షణ పొందినట్లుగాను మరియు NIFT, HYD నందు 5 సం.లు ఇన్‌స్ట్రక్టరుగా పనిచేసినట్లుగా సర్టిఫికెట్సు ద్వారా తెలియుచున్నందున యు.సి.డి లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుచున్న జూనియర్ స్పెషలిస్టు గౌరవ వేతనముతో సమానముగా నెలకు రూ.10,000/- లు గాను మరియు అసిస్టెంటు ఇన్‌స్ట్రక్టరుగా శ్రీమతి కె.వెంకట కనకదుర్గ గారు విజయవాడ నగర పాలక సంస్థ వారి కుట్టు ట్రైనింగు సెంటరు నందు శిక్షణ పొందియున్నందున వారి గౌరవ వేతనమును ఇన్‌స్ట్రక్టరుగా పనిచేయుచున్న శ్రీ కె.సత్యనారాయణ గారి వేతనముతో సమానముగా నెలకు రూ.7,000/- ల చొప్పున ఇన్‌స్ట్రక్టర్ల జీతమును పెంపుదల చేయుచు వారి కాలపరిమితి మరియొక 11 నెలలు కాలము పాటు అనగా 29.12.2013 నుండి 28.11.2014 వరకు పొడిగించుటకు మరియు వారి వేతనమును SJSRY నిధుల నుండి చెల్లించుటకు స్థాయీ సంఘమువారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-16388/2004)

27/1802- విజయవాడ నగరములో పట్టణ పేదరికమును నిర్మూలన నిమిత్తము ఇందిరాక్రాంతి పథము (IKP) అర్బన్ అమలుపరచుటలో భాగముగా స్వయం సహాయక సంఘాలను బలపరచుటకు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమములను అమలుపరచుటకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంటు (యు.సి.డి) విభాగము నందు తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో నెలకు గౌరవ వేతనము ఒక్కొక్కరికి రూ.9,000/- చెల్లించు పద్ధతిపై 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక్కొక్కరికి రూ.10,000/- లు చెల్లించు పద్ధతిపై 2 జూనియర్ స్పెషలిస్టులను మరియు రూ.20,000/-లు చెల్లించు పద్ధతిపై స్పెషలిస్టు లైవ్‌లీహుడ్‌లను కృష్ణాజిల్లా సమాఖ్య వారు

విజయవాడ నగర పాలక సంస్థ నందు పనిచేయుటకు పంపియున్నారు. నగర పాలక సంస్థ నందు ప్రస్తుతము 21 కమ్యునిటీ ఆర్గనైజర్లు ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు పనిచేయుచున్నారు.

స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.1448 తేది:5.9.2013 ప్రకారము పై తెలిపిన వారి కాంట్రాక్టు కాలము 18.07.2013 నుండి 17.06.2014 వరకు కాంట్రాక్టు కాలపరిమితి పొడిగింపుకు ఆమోదించియున్నారు. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల కాంట్రాక్టు కాలపరిమితి ది.17.06.2014 తో ముగిసియున్నది. సదరు కమ్యునిటీ ఆర్గనైజర్లకు జీతము 31.1.2014 వరకు చెల్లించుట జరిగినది.

సదరు కమ్యునిటీ ఆర్గనైజర్ల సేవలు క్షేత్ర విభాగములో ఇంకనూ అవసరమైవున్నందున ది. 18.06.2014 నుండి 17.05.2015 వరకు కాంట్రాక్టు కాలమును ఈ క్రింది చూపిన విధముగా మరియొక 11 నెలలపాటు పొడిగించుటకు ప్రతిపాదించడమైనది.

| వరుస నెం. | కమ్యునిటీ ఆర్గనైజరు పేరు | కాంట్రాక్టు ముగియు తేది | ప్రతిపాదన పొడిగించు కాలము | గౌరవ వేతనము రూ. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | బి.సుబ్రమణ్యం | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 2 | ఎ .పి.యన్ సుగుణ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 3 | జి.యస్.సుజాత | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 4 | ఆర్.డి.వి.కిశోర్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 5 | కె.విద్యాసాగర్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 6 | సి.హెచ్.నాగమణి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 7 | యన్.యన్.వి.కనకదుర్గ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 8 | యం.కొండబాబు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 9 | బి.స్వాతి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 10 | కె.రాధాకుమారి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 11 | కె.శ్రీనివాసరావు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 12 | కె.స్వరూపరాణి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 13 | జె.సునీత | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 14 | పి.నాగలక్ష్మి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 15 | కె.విజయభవానీ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 16 | పి.కిరణ్మయి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 17 | డి.జ్యోతి | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 18 | కంబాల బాబు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |

| | | | | |
|---|---|---|---|---|
| 19 | జి.ప్రసాద్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 20 | బి.నాగరయ్య | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 21 | ఆర్.లోకేశ్వరరావు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 9,000/- |
| 22 | డి.పావని, జూ.స్పెషలిస్టు | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 10,000/- |
| 23 | యల్.రవికుమార్, స్పెషలిస్టు, లైవ్‌లీహుడ్ | 17.06.2014 | 18.06.2014 to 17.5.2015 | 20,000/- |

పై పట్టికలో చూపబడిన వారికి సంబంధించిన 11 నెలల జీతముల వివరములు ఈ దిగువ చూపడమైనది.

21 x Rs.9,000/- x 11 = Rs. 20,79,000/-
1 x Rs.10,000/- x 11 = Rs. 1,10,000/-
1 x Rs. 20,000/- x 11 = Rs. 2,20,000/-
Rs.24,09,000/-

పై తెలిపిన 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్లను, ఒక జూనియర్ స్పెషలిస్టు మరియు ఒక స్పెషలిస్టు లైవ్‌లీహుడ్ సేవలను పై సూచింపబిన కాలములలో ఉపయోగించుకొనుటకు గాను మరియు వారికి 11 నెలల కాలమును గౌరవ వేతనము మొత్తము రూ. 24,09,000/- లు పైన తెలియచేసిన విధముగా నగర పాలక సంస్థ జనరల్‌ఫండ్స్ నుండి జిల్లా సమాఖ్య వారికి చెల్లించుటకు ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.U2-137147/2009)

28/1803- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 44 డివిజన్లలో చెత్తను వేయుటకు గాను 474 డంపరు బిన్స్ అవసరం ఆగుచున్నవి. వీటికి గాను ప్రస్తుతము 215 డంపరు బిన్స్‌లతో పని జరుగుచున్నది. పై సూచిక నందు CMOH గారు ఇంకను 250 డంపరు బిన్స్ అవసరం అగునని తెలియచేసినారు.

కావున పై సూచికను అనుసరించి మొదటి విడతగాను 100 Nos. డంపర్ బిన్స్ కొనుగోలు చేయుటకు అంచనా మొత్తం రూ. 41.72 లక్షలు ఖర్చు అగును. ఈ అంచనాలు 2013 - 14, SSR రేట్ల ప్రకారంగా తయారు చేయుటమైనది. మరియు ఈ ఖర్చును విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ జనరల్ ఫండు నిధుల నుండి ఖర్చు చేయుటకు, మరియు 'ఇ' ప్రొక్యూర్‌మెంటు టెండరు ద్వారా పిలుచుటకు స్థాయి సంఘం వారికి వ్రాసిన ప్రియాంబుల్ ఆమోదం కొరకు ఉంచటమైనది. (Rc.$V_1$-124219/2014)

29/1804- ది.31-05-2013 వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీ బి.యస్.వి.కె.యస్.ఆర్. ఆంజనేయులు, రిటైర్డు సహాయ ఇంజీనీర్‌కు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.004323/P.2/501/2013-14, తేది.29-05-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.11,215/-ల చొప్పున ది.01-06-2013 నుండి,
2) పదవీ విరమణ పారితోషకము రూ.5,47,503/-లు ఒకే మొత్తము గాను,
3) కుటుంబ పింఛను రూ.11,215/-, పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.04-05-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:05-05-2020 నుండి నెలకు రూ.6,729/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ బి.యస్.వి.కె.యస్.ఆర్. ఆంజనేయులు, రిటైర్డు సహాయ ఇంజీనీర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C11-130070/2013)

30/1805- ది.22-10-2013వ తేదీన మరణించిన శ్రీడి.కోటేశ్వరరావు, ధోబికి వారి భార్య అయిన శ్రీమతి డి.సుబ్బులుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004332/P.2/384/2014-15, తేది.20-06-2014 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబపించను లాభములను సిపార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.8,075/-ల చొప్పున ది.23-10-2013 నుండి,

2) మరణ పారితోషకము రూ.4,22,080/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.8,075/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.22-10-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:23-10-2020 నుండి నెలకు రూ.4,845/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి డి.సుబ్బులు, భర్త: లేటు డి.కోటేశ్వరరావు, (ధోబి)కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-152013/2013)

31/1806- ది.31-03-2014వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీసి.హెచ్.సాంబశివరావు, రిటైర్డు బిల్లుకలెక్టరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004326/P.2/514/2014-15, తేది.03-06-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.9,015/-ల చొప్పున ది.01-04-2014 నుండి,

2) పదవీవిరమణ పారితోషకము రూ.4,85,942/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.9,015/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.09-12-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:10-12-2020 నుండి నెలకు రూ.5,409/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీసి.హెచ్.సాంబశివరావు, రిటైర్డు బిల్లుకలెక్టరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-101683/2013)

32/1807- ది.31-03-2012వ తేదీన పదవీ విరమణ చేసిన శ్రీయం.సాయిబాబు, రిటైర్డు సహాయ ఇంజనీరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004325/P.2/515/2014-15, తేది.05-06-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.14,975/-ల చొప్పున ది.01-04-2012 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.6,71,847/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.14,975/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.13-03-2019 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:14-03-2019 నుండి నెలకు రూ.8,985/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీ యం.సాయిబాబు, రిటైర్డు సహాయ ఇంజనీరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-116700/2012)

33/1808- శ్రీ వై.ఆదినారాయణ, శానిటరీ మేస్త్రీ గారు, తన కుమారుడు చి|| చిన్మయానంద అత్యవసర వైద్య చికిత్స నిమిత్తము ("ACUTE APPENDICITIS") ఆంధ్రా హాస్పిటల్స్, ప్రకాశం రోడ్డు, విజయవాడ నందు ది.8-2-2014 నుండి ది.11-02-2014 వరకు చికిత్స పొందుట వలన రూ.49,937/-లు ఖర్చు అయినదనియూ, సదరు మొత్తమును రీయింబర్సుమెంటుగా మంజూరు చేయుటకు కోరుచూ సంబంధిత మెడికల్ బిల్లులను దాఖలు పరచినారు. సదరు బిల్లులను స్క్రూటిని నిమిత్తము సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారి లేఖ నెం.394/MR/G6-II/2013, dt.28-5-2014 నందు వారికి చెల్లించవలసిన మొత్తము రూ.20,000/-లుగా సిపార్సు చేయడమైనది.

కావున సదరు మొత్తము రూ.20,000/-లు శ్రీ వై. ఆదినారాయణ, శానిటరీ మేస్త్రీ, కోడ్ నెం.5879 గారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F2-113919/2014)

34/1809- శ్రీమతి ఎ.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్. వర్కరుకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004298/P.2/29/2013-14, తేది.25-12-2014 నందు ఈ దిగువ తెల్పిన పించను లాభములను సిపార్సు చేసినారు.

1) పదవీ విరమణ పించను రూ.8,075/-ల చొప్పున ది.01-07-2013 నుండి,

2) పదవీ విరమణ పారితోషకము రూ.4,12,467/-లు ఒకే మొత్తము గాను,

కావున సదరు పదవీ విరమణ పించను లాభములను శ్రీమతి ఎ.దుర్గమ్మ, రిటైర్డు పి.హెచ్.వర్కరుకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-152931/2013)

35/1810- ది.08-05-2012వ తేదీన మరణించిన శ్రీ.ఎ.కె.కుమారస్వామి, శానిటరీ మేస్త్రీకి వారి భార్య అయిన శ్రీమతి ఎ.కె.సరళకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.MC/004333/P.2/582/2014-15, తేది.24-06-2014 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబపించను లాభములను సిపార్సు చేసినారు.

1) కుటుంబ పించను రూ.4,340/-ల చొప్పున ది.09-05-2012 నుండి,

2) మరణ పారితోషకము రూ.1,10,889/-లు ఒకే మొత్తము గాను,

3) కుటుంబ పింఛను రూ.4,340/- పింఛను దారుడు మరణించిన తేదీ నుండి 7 లేక 5 సంవత్సరముల తర్వాత లేదా ది.08-05-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి ది:09-05-2020 నుండి నెలకు రూ.3,350/-చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి ఎ.కె.సరళ, భర్త: లేటు ఎ.కె.కుమారస్వామి, (శానిటరీ మేస్త్రీ)కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-116298/2014)

36/1811- ది.02-01-2012న చనిపోయిన శ్రీ కర్నాటి పొట్టియ్య, పి.హెచ్ వర్కరు గారి భార్య అయిన శ్రీమతి కర్నాటి జమలమ్మ గారికి ది జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.004297/P.2/42/2013-14, తేది.25-01-2014 నందు ఈ దిగువ తెల్పిన పదవీ మరణ పించను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ మరణ పారితోషికము రూ.3,38,201/-లు ఒకే మొత్తము గాను,

2) కుటుంబ పింఛను నెలకు రూ.7,220/-లు చొప్పున ది.03-01-2012 నుండి ది.02-01-2019 వరకు ఆ తదుపరి ది.03-01-2019 నుండి నెలకు రూ.4,332/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములు శ్రీమతి కర్నాటి జమలమ్మ గారికి మంజూరు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-157399/2013)

37/1812- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.31-05-2014తో ముగియు కాలమునకు అక్కౌంట్స్ స్టేట్‌మెంట్, జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది. (ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**<u>ది.30-06-2014న జరుగు స్థాయీ సంఘ సమావేశములో ప్రత్యేక అధికారి గారి అనుమతితో ప్రవేశపెట్టబడు అదనపు అంశములు (Table Items)</u>**

38/1813- కౌన్సిల్ వారి తీర్మానము నెం.55, తేది: 17-03-2011 మరియు ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Rt.No.1296 MA & UD (K2), Department, dt.18-9-2009 లను అనుసరించి విజయవాడ నగరాన్ని సోలార్ సిటీగా తీర్చిదిద్దుటకు ప్రణాళికలు తయారు చేయబడినవి. అందులో భాగంగా "విజయవాడ సోలార్ సిటీ మాస్టర్ ప్లాను" రూ.256.50 కోట్లకు తయారుచేసి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారికి సమర్పించి ఆమోదం పొందు స్థితిలో వున్నది. అందుకుగాను ప్రభుత్వము రూ.46.40 లక్షలను మంజూరుచేసి ముందుగా రూ.12.20 లక్షలను విడుదల చేయుట జరిగినది. భవిష్యత్తులో సదరు మాస్టర్ ప్లాను మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, న్యూ ఢిల్లీ వారి ఆమోదం పొందిన తరువాత అమలుపరచుటకు, భవిష్యత్తు కార్యకలాపాలను నిర్వహించుటకు "సోలార్ సెల్" ను ఏర్పాటుచేసి అందులో భాగంగా ఒక ఇంజనీరు గ్రాడ్యుయేట్‌ను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుట అవసరము వచ్చినందున, శ్రీ AVNCDP గుర్రాజు గారిని ఒక సంవత్సర కాలంపాటు కాంట్రాక్టు బేసిస్‌పై నియమించుటకు, వారికి నెలకు రూ.15,000/-లు ఫిక్స్‌డ్ పే చెల్లించుటకు నియామక ఉత్తర్వులను ది.17-04-2013న పంపుట జరిగినది. అందుపై శ్రీ AVNCDP గుర్రాజు గారు ది.02-05-2013న విధులలో చేరినందున అనుమతించుట జరిగినది. అందుపై నియామకపు ఉత్తర్వులను ర్యాటిఫై చేయవలసినదిగా కోరుతూ స్టాండింగ్ కమిటీ ముందుంచగా వారు ది.13-07-13న జరిగిన స్థాయీ సంఘము తీర్మానము నెం.1/1357, తేది: 13-07-13 ద్వారా పై చర్యను ర్యాటిఫై చేయుట జరిగినది.

దీనిలో భాగంగా సదరు గ్రాడ్యుయేట్ ఇంజనీరు గారి కాంట్రాక్టు కాలము ది.01-05-2014తో ముగిసినందున సదరు శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలమును ఒక సంవత్సరము పొడిగించుచూ, నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.16,500/-లు చెల్లించుటకు కమీషనరు గారు ది.09-06-2014న ఆమోదము తెలిపియున్నందున, సదరు సోలార్ ఇంజనీరు వేతనము సోలార్ సెల్ నిర్వహణకు కేటాయించిన మొత్తంలో నుండి చెల్లించు అవకాశము వున్నందున, ఇది నగరపాలక సంస్థకు ఏ మాత్రం అదనపు భారము కానందున, శ్రీ AVNCDP గుర్రాజు, సోలార్ ఇంజనీరు (కాంట్రాక్టు) గారి కాంట్రాక్టు కాలము ఒక సంవత్సరము పొడిగించుచూ నెలకు ఫిక్స్‌డ్ పే 10% పెంచుచూ అనగా రూ.16,500/-లు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. (Rc.E3-114655/13).

39/1814- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పని వేళలు మినహాయించి), బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లైను మరియు గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.05-06-2014వ తేదిన టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును సాక్షి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.12-06-2014న సీల్డు టెండర్లు పిలువబడినవి. **ది.12-06-2014వ తేది సాయంత్రం గం.4.00.లకు ఎస్టేట్ ఆఫీసరు మరియు టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించి టెండర్లు తెరవడమైనది.**

సదరు పార్కింగ్ స్థలము యొక్క లీజుకాలము ది.21-06-2014న పూర్తిఅయినది. కాని, సదరు లీజుదారుడైన శ్రీ యం.కొండలరావు గారు వివిధ కారణాలపై తనకు నష్టం వచ్చినదని, గౌ. హైకోర్టునందు W.P.No.1472/2014,

ది.29-05-2014 మరియు W.P.No.15976/2014, ది.11-06-2014న ర్రిట్ పిటిషన్స్ దాఖలు చేసిన మీదట సదరు పిటిషనర్‌చే దాఖలు చేయబడిన ది.19-05-2014 నాటి అర్జీపై ఉత్తర్వులను జారీచేయవలసినదిగాను మరియు సదరు లీజుదారుని ది.21-06-2014 వరకు లీజు కొనసాగించవలసినదిగాను అదే తేదిలోగా సదరు అర్జీదారుని అర్జీ పరిష్కరించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినందున సదరు కోర్టు ఉత్తర్వుల ప్రకారము ఉత్తర్వులను ది.21-06-2014న జారీ చేసి అదేరోజున సదరు పార్కింగ్ ప్రదేశమును స్వాధీనము చేసుకొనడమైనది.

సదరు పై పేర్కొనిన టెండరులను ది.12-06-2014న టెండరు కమిటి వారి సమక్షములో వేలము నిర్వహించిన తదుపరి టెండర్లను తెరువడమైనది. మరియు సదరు వివరములు ఈ క్రింది పట్టికనందు సమర్పించడమైనది.

**న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పనివేళలు మినహాయించి), బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లైను మరియు గాంధీజి మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములు**

| వ. నెం | సింగిల్ టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన ఇ.యం.డి మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| **1** | **శ్రీ పి.శరణ్ కుమార్** | **42,22,180** | **44,05,000** | **53,45,678** | **10,55,545** |
| 2 | శ్రీ పి.బాల కృష్ణ | 42,22,180 | 44,00,000 | 49,99,999 | 10,55,545 |
| 3 | శ్రీ యం.విజయ్ చంద్ | 42,22,180 | --- | 47,22,180 | 10,55,545 |
| 4 | శ్రీ జి.కన్నా రావు | 42,22,180 | --- | 48,05,555 | 10,55,100 |

పై తెలిపిన స్టేట్‌మెంటు ప్రకారము హెచ్చుపాటదారుడు ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ కంటే రూ.11,23,498=00 అధికముగా హెచ్చు మొత్తమును సీల్డు టెండరు నందు ఆఫరు చేసియున్నందున **శ్రీ పి.శరణ్ కుమార్** గారికి న్యూ కె.జి మార్కెట్ సెల్లార్ పార్కింగ్ ప్రదేశము, బి.ఆర్.పి.రోడ్డు యస్.బి.ఐ ముందు భాగము (బ్యాంకు పనివేళలు మినహాయించి), బి.ఆర్.పి రోడ్డు నందు గల స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా వెనుక భాగము లేను మరియు గాంధీజి మునిసిపల్ హైస్కూల్ కాంపౌండ్ వాలును ఆనుకొనియున్న పార్కింగ్ స్థలములందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును స్వాధీనము పరచిన తేది నుండి ఒక సంవత్సర కాలము లీజుకు ఇవ్వబడినందున, హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టము 1955 నందలి, సెక్షను 148 (1) ననుసరించి, స్థాయీ సంఘము వారి సమాచారము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.ఎన్2-125115/2014)

40/1815- విజయవాడ నగరపాలక సంస్థకు సర్కిల్-1 పరిధిలోగల **తమ్మిన పోతరాజు కళ్యాణ మండపము**, టేనర్‌పేటను శ్రీ కె.శ్రీనివాసరావు గారికి ఈ కార్యాలయపు ఉత్తర్వులు ఆర్‌సి.ఎ3-22184/2002, ది.04-02-2005 ప్రకారము ది.04-02-2005 నుండి ది.03-02-2008 వరకు 3 సంవత్సరముల కాలమునకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.17,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వబడినది.

తదుపరి సదరు కళ్యాణమండపము యొక్క లీజుకాలమును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.380, ది.25-12-2005 ప్రకారము ది.04-02-2008 నుండి ది.03-02-2011 వరకు 33 1/3% పెంచి, మరియొక 3 సంవత్సరములకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.23,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వడమైనది. మరియు తదుపరి లీజుకాలమును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.205, ది.04-03-2011 ప్రకారము ది.04-02-2011 నుండి ది.03-02-2014 వరకు 33 1/3% పెంచి, మరియొక 3 సంవత్సరములకు, ఒక సంవత్సరమునకు అద్దె రూ.31,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకు యివ్వడమైనది. ఇప్పటి వరకు 9 సంవత్సరములు లీజు కాలము పూర్తిఅయినది కావున మరియొక 3 సంవత్సరములపాటు లీజుకాలము పొడిగించవచ్చును.

మరియు తదుపరి మూడు సంవత్సరములకు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఆర్‌టి. నెం.535 యం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.నెం.791, ది.01-07-2002 ప్రకారము మరియొక 3 సంవత్సరముల కాలమునకు అనగా ది.04-02-2014 నుండి ది.03-02-2017 వరకు ప్రస్తుతమున్న అద్దెపై 33 1/3 % పెంపుదల చేసి, సంవత్సరమునకు అద్దె రూ.41,332/-లు మరియు సర్వీసు టాక్స్ చెల్లించవలెను.

సదరు కళ్యాణ మండపమును రోజుకు ఒక ఫంక్షనుకు గరిష్టముగా రూ.500/-లు అద్దె వసూలు చేసుకొను నిబంధనపై, 3 సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N4-100254/2008)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

పు ర  ప రి పా ల నా  శా ఖ

శ్రీ టి. రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

టు
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా
వారికి.

ఆర్యా,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘ సమావేశము - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.30-06-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి.

ది.30-06-2014న జరిగిన స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/1776 నుండి 36/1811 వరకు | ఆమోదించడమైనది. |
| 37/1812 | రికార్డు చేయడమైనది. |
| అదనపు అంశములపై తీర్మానములు | |
| 38/1813 నుండి 40/1815 వరకు | ఆమోదించడమైనది. |

సం./- టి.రామ్‌గోపాల్,
సూపరింటెండెంటు మరియు
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- ఎం.రఘునందన రావు,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు //

VIJAYAWADA MUNICIPAL CORPORATION
Annexure to item No.37/11812 In Agenda
STATEMENT OF RECEIPT AND EXPENDITURE FOR GENERAL AND OTHER FUNDS
FROM 01-05-2014 TO 31-05-2014

| Particulars | Opening Balance as on 01-05-2014 | Income | Total | Expenditure | Closing Balance as on 31-05-2014 |
|---|---|---|---|---|---|
| | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) | (Rs.) |
| **1) General Fund** | | | | | |
| a) General Funds | 190660711 | 159383205 | 350043916 | 221651936 | 128391980 |
| b) P.F.Account | 187671 | 4648860 | 4836531 | 524000 | 4312531 |
| c) Escrow Account - UBI | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) Escrow Account - HUDCO | 123628659 | 25113505 | 148742164 | 66302719 | 82439445 |
| 2) 13th Finance Commission | 22121022 | 0 | 22121022 | 1492716 | 20628306 |
| **3) Other Funds** | | | | | |
| a) Jakkampudi Lay - Out | 45153299 | 0 | 45153299 | 0 | 45153299 |
| b) J.N.N.U.R.M. | 136626163 | 0 | 136626163 | 45163219 | 91462944 |
| c) Education Funds | 7000944 | 12273250 | 19274194 | 9686987 | 9587207 |
| d) ILCS Funds | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) M.P.Grant Funds | 1134410 | 1619540 | 2753950 | 1604550 | 1149400 |
| f) SJSRY Funds | 7997818 | 0 | 7997818 | 0 | 7997818 |
| g) Pavalavaddi | 15200044 | 0 | 15200044 | 0 | 15200044 |
| h) Baalika Samvruddhi Yojana | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) Rajeev Pallebata | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) RAY | 244572 | 0 | 244572 | 0 | 244572 |
| k) ACDP | 5112690 | 0 | 5112690 | 0 | 5112690 |
| l) Road Grant | 37264548 | 0 | 37264548 | 3320166 | 33944382 |
| m) State Fince Commission Funds | 76094100 | 0 | 76094100 | 5012336 | 71081764 |

| STATEMENT SHOWING RECEIPTS AND PAYMENTS<br>FROM 01-05-2014 TO 31-05-2014 | |
|---|---|
| | |
| **RECEIPTS :** | **Amount** |
| Taxes | 83653014 |
| Other Taxes | 75730191 |
| **Total :** | **159383205** |
| | |
| **PAYMENTS** | |
| **Establishment** | |
| Employees Salaries | 62825928 |
| Time Scale NMR Salaries | 1341122 |
| School Contingent Wages | 349831 |
| Pension Expenditure | 4594802 |
| **Administration and O&M Charges** | |
| DWACUA Groups Wages | 12667041 |
| Contract Employees Wages | 1907553 |
| Contract Labour Bills | 3045581 |
| Retired Employees Benefits | 1196163 |
| ESI | 1296931 |
| EPF | 4878270 |
| Income Tax | 463573 |
| VAT | 164648 |
| Labour Cess | 20733 |
| LTCC & HTCC Charges | 24581896 |
| Oil Bills | 3794052 |
| Phone Bills | 355253 |
| Vehicle Insurance Charges | 649025 |
| Vehicle Depot. Bills | 2435191 |
| PRO Section Bills | 29321 |
| Voice Section Bills | 28500 |
| Legal Charges | 6000 |
| Contractors Work Bills | 3399397 |
| Health Section Bills | 563406 |
| UBI loan repayment | 24755000 |
| Hudco loan repayment | 66302719 |
| **Total :** | **221651936** |

Sd./- M.V.Prasad,
Examiner of Accounts,
Municipal Corporation, Vijayawada.

// True Copy //

Secretary i/c.,
Municipal Corporation, Vijayawada.